తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 18 అక్టోబర్ 2024 | పేజీలు : 20

## గ్రూప్-1 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి



హైదరాబాద్

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

# పెరగనున్న మద్యం ధరలు



- సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది.
- ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా భారీగా ఉదాయం వచ్చింది
- ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి
- రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి

# 23న కేబినెట్

- ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది.
- పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం
- హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయి
- ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు కుల గణన వంటి అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయిఈనెల 23వ తేదీన తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. సచివాల యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన - మిగతా2లో



## పెరగనున్న మద్యం ధరలు..

**హైదరాబాద్:** తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది.

### 17 లక్షల బీర్లు..

రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా అధికంగా ఉండటంతో రాష్ట్ర సర్కార్ ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

### స్వల్పంగా తగ్గిన ఆదాయం..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం. బడ్జెట్ ప్రవేశ పెట్టగా వ్యవసాయానికి ఎక్కువ ప్రియారిటీ ఇచ్చారు. అయితే బడ్జెట్ సమావేశాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది..పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఖచ్చితంగా మద్యం ఉండాల్సిందే . ఎన్నికల సమయాల్లో మందు ఏరులై పారుతుంది. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లు

**వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు..?**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లతో వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వేదికగా మహిళల విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఫెక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్, అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేసి అసభ్యకర వీడియోలు, ఫోటోస్ పంపుతూ మహిళలు, విద్యార్థినుల వేధింపులు గురి అవుతున్న పిర్యాదులు ఎక్కవ వస్తున్నాయని, అలాంటి వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపిన, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి స్పమస్యలపై జిల్లా పోలీస్ నిఘా ఉంటుందని ఇలాంటి సమస్యలపై మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి లేదా వారి అకౌంట్ హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురు పోకిరీలపై కేసు నమోదు చేయడం జరిగిందని,సోషల్ మీడియా వేదికగా కానీ,పని చేసే ప్రదేశాల్లో కానీ, పాఠశాలలో, కళాశాలల్లో మహిళలను , విద్యార్థినులకు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళలు విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, లేదా షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

## 23న తెలంగాణ కేబినెట్

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం ప్రకటన జారీ చేశారు. మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధతతో పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించనున్నారు. జీహెచ్ఎంసీ అధికారాలు ఇటీవలనే హైడ్రాకు కట్టబెడుతూ పురపాలకశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ యాక్ట్ చట్ట సవరణ బిల్లుపై కేబినెట్ లో చర్చించే అవకాశం ఉంది. ఇక వచ్చే అసెంబ్లీ సమావేశాల నిర్వహణతో పాటు చర్చించే అంశాలపై కూడా సమాలోచనలు చేయనున్నారు. ఇవే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు కుల గణన వంటి అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది..!మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళలను సీరియస్ గా తీసుకుంది. పరివాహన ప్రాంతంలో ఉన్న నిర్వాసితులకు ఇళ్లను కేటాయించే పనిలో పడింది. ఇప్పటికే చాలా ఇళ్లకు మార్కింగ్ కూడా చేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా మూసీ సుందరీకరణను తీసుకుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ భేటీలో ఈ విషయంపై లోతుగా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇక రాష్ట్రంలో చాలా మంది రైతులు పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇందుకోసం తీసుకొచ్చిన రైతు భరోసా స్కీమ్ పై కేబినెట్ చర్చించనుంది. విధివిధానాలను ఖరారు చేసే అంశంపై సమాలోచనలు చేయనుంది. ఇక రుణమాఫీ స్కీమ్ కూడా చర్చకు రానుంది.

# కౌంటర్లకు ప్రతి కౌంటర్లతో గులాబీకి డైలమా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌కు అన్ని బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్దామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి ‘డబుల్’ ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది. హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది.

# పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి





- ధరణి పెండింగ్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి
- కోర్టు ఏర్పాటు పనులు పరిశీలన
- మెదక్ ఆర్డిఓ రమాదేవి

అల్లాదుర్గం అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి సూచించారు. అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయంను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం నవంబర్ ఆరో తేదీ వరకు నేరుగా తాసిల్దార్ కార్యాలయంలో ఓటరులు దరఖాస్తులు చేసుకోవచ్చని గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మీడియా కవరేజ్తో విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్ణీత వ్యవధిలో భూసేకరణ మధ్యవర్తిత్వ కేసులు జాబితా లు తయారు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మీ సేవలో డాష్ బోర్డులోని అన్ని రకాల సర్టిఫికెట్ల దరఖాస్తులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఉప తాసిల్దార్ ఎండి ఇమ్రాన్, ఆర్ ఐ లు సందీప్, వరలక్ష్మి, సిబ్బంది కృష్ణ, రాజు, లింగమని తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు ఏర్పాటు పరిశీలించిన ఆర్డీవో**

అల్లాదుర్గంలో నూతనంగా ఏర్పాటు కానున్న జూనియర్ సివిల్ కోర్టు భవనాన్ని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి గురువారం పరిశీలించారు. ఈ నెల 19 కోర్టు ప్రారంభం కానుందని సకాలంలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఆర్ ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో మరో కొత్త రాజకీయ నాయకుడు



-సామాజిక సేవతో ప్రజల్లోకి దూసుకెళ్తున్న గుర్రపు మచ్చేందర్
-జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం
-సేవ పేరుతో ప్రతి పల్లెలోకి విస్తరించిన పేరు గుర్రపు మచ్చేందర్

నారాయణఖేడ్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి),:

సేవయే తన మార్గమంటూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను అందిస్తున్నారు. ఎవరైనా ఆపదలో ఉండి వచ్చి అడిగిన వెంటనే స్పందిస్తూ వారికి ఆర్థిక సాయం అందిస్తూ ప్రజలను ఆదుకుంటున్నాడు, గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో నిలిచాడు, అప్పటినుండి ప్రజలలో ఉంటూ నిత్యం ప్రజా సేవ చేస్తూ ఉంటున్నాడు, నియోజకవర్గంలో తాండలలో గుడేలలో మారు మేగుతున్న పేరు గుర్రపుమచేందర్ అని ప్రజలకు గుసగుసలాడుతున్నారు, వారి కుటుంబ నేపథ్యం తల్లి కల్లేరు మండల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ఎంపీపీ సుశీల ప్రతినిత్యం వహించారు, వారి వ్యవసాయ కుటుంబం, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో పనిచేసిన వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు మొత్తం గుర్రపు మచ్చేందర్ వెంట నడుస్తున్నారు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఖేడ్ లో సంక్షోభం ఏర్పడిందని చెప్పవచ్చు, స్థానిక నాయకత్వం అండగా ఉండకపోవడం తో కార్యకర్తలు గుర్రపు మచ్చేందర్ వైపు చూస్తున్నారు.



బిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచిన వివిధ మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు సైతం గుర్రపు మచ్చేందర్ వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రతిరోజు సేవా కార్యక్రమంతో ప్రజలలో దూసుకుపోతున్న తరుణంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసే అవకాశం ఉందని పార్టీ నాయకులకు గుసగుసలు ఆడుతున్నారు. విజయదశమి నాడు అలైబలై కార్యక్రమం ఎవరి నాయకుల ద్వారా వారు జరుపుకున్నారు, కొన్ని రోజుల కింద పార్టీ అధినాయకత్వం మాజీ మంత్రి హరీష్ రావు సైతం ఎవరికి వారే కలుస్తున్నారు, అధినాయకత్వం కూడా గుర్రపు మచ్చేందర్ కు మీ సేవా కార్యక్రమాలు ప్రజలలో మీరు నిర్వహిస్తూ ఉండండి మీ సేవలకు పార్టీ తగిన గుర్తిస్తుందని అధినాయకత్వం అన్నట్టు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. రానున్న రోజుల్లో ఖేడ్ రాజకీయం రసవత్తంగా ఉండే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సైతం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల వలసలను నిలువరించలేకపోతున్నాడు, అతని హయాంలో అనేక పదవులు పొందిన నాయకులు వేరే పార్టీలో సైతం పోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. ఈ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆపద్బాంధవుల వచ్చిన గుర్రపు మచ్చేందర్ వెంటే నాయకులు నడుస్తున్నారు. నాయకులను అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ, సేవ కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం ప్రజల ఉంటూ కార్యకర్తలను పరామర్శిస్తూ ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు



అల్లాదుర్గం అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శంకర్ లు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని క్వింటాలుకు 2320 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఐ ,సందీప్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, ఏపీఎం నాగరాజు, సీసీలు ఆబేద్, బేతయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నంతో మండల కాంగ్రెస్ నాయకులు జర్నలిస్ట్ లు



కొల్చారం (ప్రజా జ్యోతి )

కర్ణాటక రాష్ట్రం గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం చేరుకొని దత్తాత్రేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పౌర్ణమి ని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు మంత్రిని కలిశారు. ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పలకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అవసరమైతే హైదరాబాద్ కు వచ్చి తనను కలువమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) లకు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను కృషి చేస్తానని పేర్కొన్నారు.మంత్రి ని కలిసిన వారిలో జర్నలిస్ట్ లు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్,శివ కుమార్ గౌడ్,నర్సిములు, నాయకులు కొమ్ముల రాజగౌడ్, మహేష్ గౌడ్,సత్యం,శ్రీహరి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# మాజీ జెడ్పీటీసి విజయరామరాజు మరణం పార్టీకి తీరని లోటు

**-మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట మాజీ జెడ్పీటీసి బూత్కూరు విజయరామరాజు మరణం బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలకు తీరని లోటు అని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.. గురువారం మల్కాపూర్ గ్రామంలో విజయరామరాజు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన వెంటే ఉండి పెద్ద శంకరంపేట మండలం నుండి ప్రతి గ్రామంలో ఉద్యమస్ఫూర్తిని రగిలించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడని గుర్తు చేశారు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. సురేష్ గౌడ్.. కన్నయ్య గారి రమేష్.. మాణిక్ రెడ్డి.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

# హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

**-ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ను అప్పగించాలంటూ ఆందోళన దిగిన బాధిత కుటుంబీకులు,,**



శివ్వంపేట ప్రజా జ్యోతి అక్టోబర్ 17

శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి శివారులో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబ సభ్యులు తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆందోళనకు దిగారు, ప్రమాదానికి కారణమైన డ్రైవర్ నాసింగ్ ను తమకి అప్పగించాలంటూ డిమాండ్ చేశారు,కొద్దిసేపు మృతుల కుటుంబ సభ్యులకు పోలీసులకు వాగ్వాదం చోటుచేసుకుంది,తమకు న్యాయం జరిగేంత వరకు డెడ్ బాడీలను తీసుకెళ్లాము అంటూ ఆందోళనకు దిగారు,పోలీసు ఉన్నత అధికారులు న్యాయం చేస్తామని మాట ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది, డెడ్ బాడీలను స్వగ్రామాలకు తరలించుటకు పోలీసులు ఏర్పాటు చేశారు,

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**-నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం..**

**-పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

రహదారులపై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనదారులు ప్రయాణం చేయాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపారు.. గురువారం పెద్ద శంకరంపేట కేంద్రంలో నేషనల్ హైవే సిబ్బందితో కలసి రోడ్డు భద్రత నియమావళి గురించి మాట్లాడుతూ అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు.. మద్యం సేవించి వాహనాలను నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని ప్రజలకు వివరించారు.. మైనర్లు వాహనాలను నడిపి పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు పెడతామని అన్నారు.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపిస్తే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు.. మద్యం మత్తులో రాంగ్ రూట్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ చేసి ప్రాణాలు పోగొట్టుకోవద్దని అన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే సిబ్బంది ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.....

# అల్లాదుర్గం నూతన కోర్టు పనులను పరిశీలించిన జిల్లా జడ్జి





అల్లాదుర్గం అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. అల్లాదుర్గంలో నూతనంగా ఏర్పాటు కానున్న సివిల్ కోర్టు భవనాన్ని గురువారం మెదక్ జిల్లా మెజిస్ట్రేట్ లక్ష్మి శారద సందర్శించారు. సందర్భంగా భవనంలోని ప్రారంభోత్సవ పనులను ఆమె సమీక్షించారు. ఈనెల 19న హైకోర్టు జడ్జి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉండడంతో కోర్టు భవనంలో మౌలిక వసతులు కల్పన వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, ఆర్ఐ సందీప్, తదితరులున్నారు.

# శోక సంద్రంలో తండాలు





**-శుభకార్యానికి వెళ్ళొస్తూ అనంత లోకాలకు**

**-మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు,,,,,**

**- ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా ఆదుకుంటాం,,,,,,**

**ఆవుల రాజిరెడ్డి,**

అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందడంతో తండాలు శోకసంద్రంలో మునిగాయి,తూప్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ లో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, మృతుల కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు,అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,,,, జరిగిన రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని అందులో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మరణించడం చాలా బాధాకరం అన్నారు,మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు, హాస్పిటల్ సిబ్బందితో పోలీసులతో మాట్లాడి డెడ్ బాడీలను వీలైనంత త్వరగా వారి గ్రామాలకు తరలించాలని కోరారు,వారి వెంట మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,మాధవరెడ్డి,వెంకట్రాంరెడ్డి, గంగాధర్,వారాల గణేష్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డివెంకట్రాంరెడ్డి

# ఎంబిబిఎస్ సిట్ అయితే వచ్చింది కానీ వెళ్ళడానికి పేదరికం అడ్డొస్తుంది

**– ఎవరైనా దాతలు హెల్ప్ చేయవలెను అని కోరుతున్న విద్యార్థి తల్లిదండ్రులు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17:**

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో. టాలెంట్ కు పేదరికం అడ్డుకాదని నిరూపించి పట్టుదలతో ఎంబిబిఎస్ సిటు సాధించి ప్రతిభ కనబరిచిన బి,పరమేష్ వరప్రసాద్ ఉండవెల్లి మండలం కేంద్రానికి చెందిన బి శ్రీరాములు రామదేవి దంపతులకు చెందిన రెండోవ కుమారుడు బి,పరమేష్ వరప్రసాద్ ఎంతో కష్టపడి,ఎన్ని ఎవరోదాలు ఎదురైనా నీట్ లో మంచి ర్యాంక్ సాధించి పట్టుదలతో ఎంబిబిఎస్ సిట్ సాధించి తనకున్న టాలెంట్ కి పేదరికం అనేదే అడ్డుకాదని నిరూపించారు.పరమేష్ వారి కుటుంబం చాలా పేదరికంగల కుటుంబం వారి రోజువారీ కుటుంబం ఖర్చులకి కూడా చాలా ఇబ్బంది పడేవారు. అయినా వారి తల్లిదండ్రులు ఒక పూట తిని తినక పస్తులు ఉండి పరమేష్ నీ మెడిసిన్ లో డాక్టర్ సిట్ సంపాదించే వరకు చాలా కష్టపడ్డారు. ఈరోజుల్లో ఉండే చాలామంది పిల్లలు స్మార్ట్ ఫోన్ కే బానిసలు అవుతారు,కానీ పరమేష్ వర ప్రసాద్ తన కుటుంబ ఆర్థిక స్థితి గతులని చిన్నపటి చూసి ఎంతో కష్ట పడి,తన కుటుంబ ఆర్థిక పరిస్థితు వల్ల సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ హాస్టల్లోనే ఉంటూ తన పట్టుదలతో మెడిసిన్ లో డాక్టర్ సిట్ సంపాదించి ప్రతిభ కనబరిచారు. పరమేష్ వరప్రసాద్ తనకున్నా టాలెంట్ తో మెడిసిన్ లో డాక్టర్ సిట్ అయితే సాధించారే కానీ, ఆ డాక్టర్ కోర్స్ పూర్తి చేయడానికి సంవత్సరానికి 3 లక్షలు అవుతాయి కానీ పరమేష్ వారి తల్లి దండ్రుల దగ్గర రోజువారీ ఖర్చులకే ఇబ్బంది పడుతుంటే అవి ఎలాగా తీసుకురావాలని వారి తల్లి



దండ్రులు అయ్యోమాయ్యోమంలో ఉన్నారు,మన పేదింటి బిడ్డ పరమేష్ డాక్టర్ సిట్ సాధించడం అనేది కళగా పెట్టుకొని ఎంబిబిఎస్ సిట్ సాధిస్తే,కానీ వారికున్న ఆర్థిక పరిస్థితులు వల్ల చదవలేక పోతాడేమో అనిపిస్తుంది.కావున మన పేదింటి బిడ్డ పరమేష్ కు మనకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ పేదింటి బిడ్డకలను నెరవేర్చగల్గమని కోరుతూ ఆర్థిక సహాయం చేయగలరని మనవి.సహాయం చేయదలిచినా వారువారి కాంటాక్ట్ నెంబర్స్ 9014442008, 6302906336, 9398810395.

# బిసి కులగణన పక్షపాతం లేకుండా నిర్వహించారు

**–జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్**



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 17:**

బీసీ కుల గణనా పక్షపాతం లేకుండా నిర్వహించాలని ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రాష్ట్రంలో విలిపివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ, ఎస్టీ కులగనునతో పాటు రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సమగ్ర సర్వే నిర్వహిస్తేనే విద్యా,ఉద్యోగ, ఉపాధి,ఆర్థిక,రాజకీయ,సామాజిక స్థితిగతులపై శాస్త్రీయంగా పూర్తి సంపూర్ణ సమాచారం లభ్యమవుతుందన్నారు బీసీ గణనలో పక్షపాతం చూపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే సమగ్ర కుల గణన ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా తిరిగి కొందరితో చర్చించడం ద్వారా సమగ్ర నివేదిక తయారు చేయలేరని ఇంటింటి సర్వే ప్రారంభించాలని అన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల సవరణ జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నివాహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధన్వోజు అరవింద్ చారి, గౌడుగు రాజు, శంకర్, మౌలాన,నవీన్,మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యత పెంపొందించుకోవాలి





**– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి టౌన్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యత ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయస్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడా శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**– సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**కల్వకుర్తి అక్టోబర్17 (ప్రజా జ్యోతి):**

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ పిలుపునిచ్చారు.. వెల్దండ మండల కేంద్రంలో గురువారం ఏజి రేడియం వర్క్ డిజైనర్ షాపును ఆయన ప్రారంభోత్సవం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆ రంగంలో రాణించాలని సూచించారు. షాపు యజమాని యాదగిరి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో సిమ్ముల తిరుపతిరెడ్డి,గుర్జటి ప్రభాకర్, శ్రీను, అన్యపు రామస్వామి, గరుసు పెంటయ్య, గుర్జటి కిష్టాలు, విష్ణు గౌడ్, మట్ట శివ, పుట్ట శివ, మల్లయ్య, చరణ్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగ గా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం

**గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆశ్వీజ శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రమేష్, మధుసూదనాచారి, దీరేంద్రదాస్,రవి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శ్రీనివాసుని కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు హాజరయ్యారు.



# బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి





**– జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షలో కలెక్టర్**

**వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎం సి పి సి)" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. అక్టోబర్ చివరి వారంలో "చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్ వీక్" సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పని లో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**దత్తత మాసం గా నవంబర్**

నవంబర్ మాసాన్ని అడాప్షన్ నెలగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకోవడానికి ఇష్టపడుతున్నట్లయితే జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేందర్ 9966493474 ను సంప్రదించాలని తెలిపారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా కూడా పిల్లల్ని దత్తత తీసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ, డీసీపీవో రాంబాబు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి(డీసీపీయూ) సురేందర్, ఆర్డిఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి కేంద్రం సీఏ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు భావనాల శాఖ చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలి

**– మదనపూర్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి**

**– రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్షలో జిల్లా కలెక్టర్**

**వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**



రోడ్లు భావనాల శాఖ చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. మదనపూర్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరు ను ఆదేశించారు. అదేవిధంగా కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. వనపర్తి బైపాస్ రోడ్డు గురించి సమీక్షిస్తూ మొత్తం 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు భూసేకరణ పై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ స్థలం, అటవీ శాఖ భూమి పోను మిగిలిన 19 ఎకరాల స్థలం భూసేకరణ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘనపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, పాన్గల్ రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. ఘనపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డు పై ఉన్న దర్గా, దేవాలయం తొలగించి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. బిజినేపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా మిగిలిపోయిన కొంత రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పాన్గల్, రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, డి. ఈ సీతారామ స్వామి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై,వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ నర్సింగరావు,జిల్లా బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, ఆంజనేయులు,కౌన్సిలర్ మురళి, రాజు,మధుసూదన్ బాబు వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు




**–నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో భ్రూణహత్యలు నివారించి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా కలెక్టర్ గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ ప్రక్రియ నిషేద చట్టం %-%1994పై అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రుల్లో గర్భిణులకు పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అది చట్టరీత్యా నేరమని గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఆసుపత్రి యాజమాన్యాలు పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. జిల్లా వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో డయాగ్నోస్టిక్ సెంటర్లను సందర్శించి నిర్దేశించిన రేట్ల ప్రకారం సేవలను అందిస్తున్నారా లేదాతెలుసుకోవాలన్నారు .ఆస్పత్రులు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, వైద్య సేవలకు వచ్చే వారికి నాణ్యమైన వైద్యం అందించాలని. సెక్స్ రేషియో ఎక్కడ తక్కువ ఉందో ఆ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు గల కారణాలను కనుకోవాలని పిసి %�d% పిఎన్డిటి ఆక్ట్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. జిల్లాలోని వైద్యులందరికీ గర్భస్థ లింగ నిర్ధారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు . వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లు ప్రైవేటు ఆసుపత్రిలో ఎడల నిరంతరం వైద్య అధికారులు పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు . లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, పరీక్షలు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నూతన వనపర్తి సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి

**- ఎస్టీఒ భవనాన్ని తొలగించి క్షయ వ్యాధి చికిత్స కేంద్రం భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి**

**- బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్**



**వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

నూతనంగా నిర్మించిన వనపర్తి సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద రూ. 2.6 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడానికి గల ఇబ్బందుల పై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా పనులు పూర్తి అయినప్పటికీ కేవలం రోడ్డు మార్గం సరిగ్గా లేనందున పెండింగ్ లో ఉంచినట్లు కాంట్రాక్టర్ తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లాకు నేరుగా రావాల్సిన విలువైన వైద్య మందులు స్టోర్ లేకపోవడం వల్ల మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి అక్కడి నుండి వనపర్తి జిల్లాకు రావడానికి తీవ్ర ఆలస్యం అవుతుందనీ తెలిపారు. రోడ్డుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని, రోడ్డు పూర్తి చేసి పదిరోజుల్లో భవనం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్టీ.ఒ కార్యాలయం వద్ద ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని సందర్శించారు. స్టోర్ లో ఉన్న మందుల నిల్వలు, వాటి గడువు తేదీలను పరిశీలించారు. పాత ఎస్టీ. ఒ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ పాతబడిన ఎస్టీఒ భవనాన్ని తొలగించి క్షయ వ్యాధి చికిత్స కేంద్రం భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డి. ఈ. నీ ఆదేశించారు. బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సదనంలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. బాల సదనంలో ఎంతమంది ఆశ్రయం పొందుతున్నారు, వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రహరీ గోడ, దోమలు లోపల రాకుండా మేష్ చేయించాల్సి ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ ప్రతిపాదనలు రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లతో చర్చించి చేయిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, కలక్టర్ వెంట ఉన్నారు.



# సమాజ విలువలు, సంస్కృతి, ధైర్యాన్ని ఇచ్చేందుకు గ్రంధాలయాలు పట్టుగొమ్మలు









**- జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం**

**- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**

సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంథాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ.. మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు.

**జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదల**

గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంధాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారిణి మాధురిని సన్మానించిన రాచాల

వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించిన మండ్ల మాధురిని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మండ్ల తిరుపతయ్య, సరిత దంపతుల కుమార్తె మాధురి ఇటీవలే మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించి వ్యవసాయ శాఖ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఏవో (టెక్నికల్)గా ఉద్యోగ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామంలోని వారి నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ.. అతి చిన్న వయసులో గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం సాధించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు మరియు జన్మించిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చినటువంటి మాధురిని చూసి యువత స్ఫూర్తి పొందాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో రైతులకు నిస్వార్థంగా సేవలందించి, వారి అభివృద్ధికై కృషి చేయాలని ఆమెకు సూచించారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులని నిరాశపరిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎన్నో నోటిఫికేషన్లు వేల మంది నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధురి తల్లి సరిత,నాయకులు గుంటిపల్లి బాలరాం,లక్ష్మణ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి





**-పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయా లి,**
**-పత్తి పంట పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలి**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ప్రతినిధి)
రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు పండించిన పత్తి పంట ను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై అదనపు కలెక్టర్..సీతారామారావు, సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో 18 జిన్నింగ్ మిల్లులు ఉండగా 15 నోటిఫై చేశామని, తేమశాతం 8% నుండి 12% వరకు ఉండాలని అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ‰‰% పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లా లో సుమారుగా 2,18,841, (రెండు లక్షల 18వేల ఎనిమిది వందల నలభై ఒక్క ) మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2024-25 సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్ వన్ కు మద్దత్తు ధర రూ 7521 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7121/- ప్రతి క్వింటాలు కు మద్దత్తు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో నమోదు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిఫై చేస్తే ఆన్ లైన్ ధృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ ధృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మిల్లు వద్ద ముందస్తు గా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు సంభావించకుండా ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తేలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, అన్ని శాఖ ల అధికారులు పత్తి రైతుల సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిస్ట్రిక్ మార్కెటింగ్ ఆఫీసర్ సర్దార్ స్వరణ్ సింగ్ జిల్లా వ్యవసాయ చంద్రశేఖర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు జిమ్మింగ్ మిల్లు యజమానులు తదితరులు అందరూ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కొత్త షాపుల ఏర్పాటుకు ఇచ్చిన అనుమతినీ ఉపసంహరించుకోవాలి

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్**

వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
వనపర్తి కొత్త బస్టాండ్ దగ్గర నూతనంగా షాపు ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చినటువంటి అనుమతిని ఆర్టీసీ డిపో వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానికంగా ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల రద్దీగా ఉండే ఏరియాలో టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నాయనీ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ తెలిపారు. గతంలో రోడ్డు విస్తరణ భాగంగా గోడలను తొలగిస్తే వాటిని ఆర్టీసీ అధికారులు రోడ్డు విస్తరణకి వ్యతిరేకంగా అడ్డుపడడం జరిగిందనీ, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని చెప్పిన ఈ రోజే కొత్తగా షాపులు పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్రజలకు ఇంకా ఇబ్బందికరంగా ఉంటుందనీ అన్నారు. కావున వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్టీసీ డిపో అధికారులకి స్థానిక ప్రజలు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు.

# వాల్మీకి మహర్షి జీవన విధానం భావి తరాలకు ఆదర్శనీయం

**- ఐ.డి.ఓ.సీ లో మహర్షి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవన విధానం భావి తరాలకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మహర్షి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడిక మొదలు పెడితే మహర్షులవుతారని వాల్మీకీ జీవితం ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వాల్మీకీ కులస్తులు, ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17
చిన్నంబావి మండలంలోని ప్రధాన చౌరస్తా వద్ద గల వాల్మీకి ఆలయం లో అధికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు నియోజకవర్గం బీజేపీ నాయకులు ధారా సింగ్ మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎల్లేని మాట్లాడుతూ వాల్మీకి మన సంస్కృతికి అమూల్యమైన వారసత్వ సంపద గా నిలిచిపోతారని కొనియాడారు. అదేవిధంగా వాల్మీకి జయంతి ని ఉద్దేశించి ధారా సింగ్ మాట్లాడుతూ సమానత్వం, సామరస్యం తో పాతుకు పోయిన అయన ఆలోచన లు భారతీయ సమాజాన్ని పెంపొందించడం లో కొనసాగుతున్నాయని అన్నారు. ఈ వేడుకలలో గోపినాయుడు, ఖాదర్ యాదవ్, కిరణ్ కుమార్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల నియామకం నాణ్యమైన విద్యకు నాంధి

**-జిల్లా కార్యదర్శి కే. శ్రీధర్ రావు**



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 17 :

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం నాణ్యమైన విద్యకు నాంది అని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీధర్ రావు అన్నారు.గురువారం లింగాల మండలంలో ఇటీవల కొత్తగా పాఠశాలలో నియామకమైన ఉపాధ్యాయులను కలిసి స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వం ఇచ్చినట్లు ఆ మండల అధ్యక్షుడు మానుపాటి రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా అప్పయపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు చెన్నంపల్లి,శ్రీరంగాపూర్,పద్మన్నపల్లి,అంబగిరి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి నాణ్యమైన విద్యను మారుమూల గిరిజన ప్రాంతాలలోని మదుగు బలహీన వర్గాల పిల్లలకు అందించుటకు ప్రతి సంవత్సరం ఖాళీలకు తగినట్లు డీఎస్సీ నిర్వహించే భరోసాను ప్రభుత్వం ప్రజలలో కల్పించడం పట్ల ఇది ముందడుగు అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఐదు పెండింగ్ డిఎ లను వెంటనే ఇవ్వాలని పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భగవంతు,అనిల్,అంబ నారాయణ,మహేశ్, శీనయ్య,పర్వతాలు,ఖదీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**-525 మందికి అన్న ప్రసాద పంపిణీ**



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 17:

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీ రామస్వామి దేవాలయంలో అశ్వియుజమాసం పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామికి 8 మంది దంపతులతో సామూహికంగా వ్రతాలు నిర్వహించారు..ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నామని గురువారం కావడంతో ఆలయ ఆవరణలో గల దత్తాత్రేయ స్వామికి పంచామృత విశేష అభిషేకాలు ప్రత్యేక గురుదత్త పూజలు నిర్వహించడం జరిగిందని, భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుపుటకు తమకు తోచిన విధంగా సామూహిక పూజలు వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడని అన్నారు.ఆలయ ఆవరణలోని శివాలయంలో పురమశివుని భక్తులు దర్శించుకున్నారు రామాలయ అన్న ప్రసాద కమిటీ సామూహికంగా అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.రామాలయ అన్న ప్రసాద కమిటీ వారి ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 525 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కందాడై శ్రీనివాస చార్యులు,అర్థరవీందర్,గొల్లరాములు,టి.మల్లేష్,యాదగిరి,రమాదేవి,శ రద,నేష నారాయణ,శివ,వేణు గౌడ్,బాలస్వామి చారి, నరసింహ గౌడ్,సాయి భక్తులు పాల్గొన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ రైస్ ను సకాలంలో అందించాలి





**-నిర్లక్ష్యం వహించే మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఖరీఫ్ 2023 – 24 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ను(సీఎంఆర్) ఈనెల 31 లోగా అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావు తో కలిసి సివిల్ సప్లైస్ అధికారులు, రైస్ మిల్లర్లతో ఖరీఫ్(2023 – 24 ) కి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ లోగా పెండింగ్ లో వున్న సీఎంఆర్ బియ్యాన్ని అందించకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, తాహసిల్దార్లతో మిల్లులను తనిఖీ చేయించి బ్లాక్ లిస్ట్ లో ఉంచుతామని కలెక్టర్ హెచ్చరించారు.2023 ఖరీఫ్ కు సంబంధించిన 73136.680 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలోని 84 రైస్ మిల్లులు అందించగా రైస్ మిల్లులకు పంపిణీ చేసిన వడ్లను 49246.930 మెట్రిక్ టన్నుల బియంగా మార్చి ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 28886.094 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్ సి ఐ కి అందించడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న 20360.835 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈనెల 31వ తేదీలోగా ఎఫ్సిఐకి సియంఆర్ అందించాలని కలెక్టర్ మిల్లర్లకు ఆదేశించారు. సీఎంఆర్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అలసత్వం వహించే మిల్లులను తనిఖీ చేసి బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనివాస్, డియం సివిల్ సప్లై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**(ప్రజా జ్యోతి) వంగూరు అక్టోబర్ 17**




వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రంగాపూర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలును గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ మాట్లాడుతూ రైతు భరోసా రెండు విడతలు దీపావళి నాటికి రైతులకు అందజేయడం జరుగుతుంది రైతులు పండించిన ఏ పంటకైనా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులందరికీ న్యాయం చేయాలని లక్ష్యంతో పనిచేస్తుంది నాలుగు లక్షల మందికి దీపావళి నాటికి రుణమాఫీ చేయడం జరుగుతుంది రైతు రుణమాఫీ విషయంలో సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ రైతులందరూ ఎవ్వరు కూడా ఆదార్యపడవద్దు వారి యొక్క సరైన వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను తీసుకొని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది అందరికి కూడా రుణమాఫీ ఈ ప్రభుత్వం చేస్తుంది ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధికారులు ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారులు డైరెక్టర్లు రైతులు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సభ్యత్వంలో అచ్చంపేట అగ్రభాగాన నిలవాలి

**– బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



బీజేపీ సభ్యత్వాలలో అచ్చంపేట నియోజకవర్గం అగ్రభాగాన నిలవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం బీజేపీ సభ్యత్వ ముఖ్య నాయకుల తో జరిగిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఈ నియోజకవర్గంలో గణనీయంగా ఓట్లు పడ్డాయని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ తన సత్తాను చాటే విధంగా నాయకులు కార్యకర్తలు తగు చర్యలు తీసుకోవాలని సుధాకర్ రెడ్డి అన్నారు.. అదేవిధంగా రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో గణనీయమైన స్థాయిలో ఓటు బ్యాంకు పెరిగిందని తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగిరే విధంగా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు చురుకుగా పని చేయాలని పార్టీ శ్రేణులకు మండికారి బాలాజీ పిలుపునిచ్చారు. అదేవిధంగా సభ్యత్వ నమోదులో దేశంలోనే బిజెపి పార్టీ అగ్ర భాగాన నిలిచిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నరేంద్ర మోడీ విజన్ నచ్చి యువకులు మహిళలు భారీ మొత్తంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వాలు తీసుకుంటున్నారని రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండికారి బాలాజీ , బీజేపీ సభ్యత్వ జిల్లా కో ఇంచార్జ్ సైదులు యాదవ్ , అచ్చంపేట ఇంచార్జ్ రాగి రామకృష్ణ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి ,జిల్లా కార్యదర్శి శ్రీను నాయక్ , బిజెవైఎం రాష్ట్ర నాయకులు చందూలాల్ ,వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం





-స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
-204 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తి అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి ):

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ప్రతి ఒక్కరికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో సింగల్ రోడ్డు నుంచి డబల్ రోడ్డుకు మంజూరై నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రోడ్డు వివరాలను ఎమ్మెల్యే వివరించారు. వెల్దండ నుండి సిర్సన గండ్ల వరకు 22 కిలోమీటర్లకు 40 కోట్లు, జూపల్లి నుండి వంగూరు గేటు వరకు మూడు కిలోమీటర్లకు 9 కోట్లు, తలకొండపల్లి నుండి కొట్ర వరకు 16 కిలోమీటర్లుకు 35 కోట్లు, పనులతో పాటు వివిధ పనులు పెండింగ్లో ఉంటే వాటిని పరిష్కరించి ప్రజలకు మేలు జరిగే విధంగా చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని ఆదుకోవడంతోపాటు ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని కోరారు. అంతకుముందు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు తేవడం పట్ల వారి చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో కనీసం ఒక రేషన్ కార్డు కూడా ఉందన్నారు అప్పటి ముఖ్య మంత్రి కాగితాల పరిమితమయ్యాడని ఇప్పటి మన ప్రాంత ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతే నాయక్, డోకుర్ పవన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ ఎజాజ్,గోరేటి శ్రీనివాసులు, షాన్ వాజ్ ఖాన్, గోపిరెడ్డి చిన్నరాంరెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రమకాంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,ఆర్ & బి అధికారి నాగలక్ష్మి, నాయకులు రేష్మ, సంతు యాదవ్ వివిధ మండలాల మాజీసర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పూజించి..పల్లకీ సేవా నిర్వహించి



పాపన్నపేట,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం వనదుర్గ క్షేత్రంలో వైభవంగా పల్లకీ సేవా నిర్వహించారు.వివిధ రకాల పూలతో పల్లకీ ని సుందరంగా అలంకరించి,ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు.అర్చకులు శంకర్ శర్మ మాత కి ప్రత్యేక పూజలు చేశారు.రాజగోపురం,ఈశ్వరాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండువగా సాగింది.దీవించమ్మా..వనదుర్గమ్మా తల్లి అని భక్తులు వేడుకున్నారు.ఈసందర్భంగా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిర్గాపూర్ లో ఉపాధి హామీ పనుల గురించి ముందస్తు ప్రణాళిక



సిర్గాపూర్ అక్టోబర్ 17(ప్రజాజ్యోతి)

:సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని మండల పరిష్యత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో మల్సూర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల కొరకు ముందస్తు ప్రణాళిక 2025-2026 సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఎపిఓ, సాంకేతిక సహాయకులు గుర్తించారు. సమస్త కార్యదర్శి లు,ఈజీఎస్ క్షేత్ర సహాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ బస్వారాజ్, బ్రాహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ పై మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఫిర్యాదు

అందోలు, అక్టోబరు17 (ప్రజాజ్యోతి):

ఇటీవల గాంధీ ఆసుపత్రిలో ఓ జర్నలిస్ట్ మందుల కొరతపై ప్రశ్న అడిగితే మంత్రి దామోదర రాజనర్సింహ దురుసుగా ప్రవర్తిస్తూ మంత్రిగా ఉండి మావాళ్ళు మీ వాళ్ళు అంటూ సమాధానం ఇవ్వడం పై అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గురువారం సాయంత్రం జోగిపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై పాండుకు పిర్యాదు చేశారు. మునిపల్లి మండలంలో బిఆర్ఎస్ నాయకుడు మృతి చెందుతే అలాయ్ బలాయ్ ప్రోగ్రాం చేసుకుంటారా అని మునిపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పెట్టిన పోస్ట్ పై అందోల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మొగులయ్య లు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం వట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్ నవీన్ రెడ్డిపై రెడ్డీ, లకే మూడు మార్కెట్ పదవుల అని సోషల్ మిడియాలో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ నాయకులు జోగిపేటలో కేసు నమోదు చేశారని, ఇది అన్యాయమని ఆయన అన్నారు. విచారణ జరపకుండా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అందోలు నియోజకవర్గం లో కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం విచారకరమన్నారు. రెండు వర్గాల మధ్యన ఘర్షణలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు డిబి. నాగభూషణం, సార శ్రీధర్, గోపాల్, కృష్ణ గౌడ్, నాగరత్నం గౌడ్, నర్సింలు, సత్యం, శంకర్ తదితరులు ఉన్నారు.

## త్వరతగతిన పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్థులను పూర్తి చేయాలి

- ప్రభుత్వ భూమి, బఫర్ జోన్ లేదా నీటి వనరులకు సమీపంలోని ఎల్ఆర్ఎస్ ను రిజెక్ట్ చేయాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్దీకరణ దరఖాస్తులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఇప్పటికే ప్రజలు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకుని ఉండి అప్రూవల్ మెసేజ్ పొందినట్లు అయితే వెంటనే డబ్బు చెల్లించి అనుమతి పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ఎల్ 1 లాగిన్ లో టీపీఎస్ ద్వారా పరిష్కారం అయిన దరఖాస్తులను ఎల్ 2 లాగిన్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ అనుమతి కోసం వచ్చిన దరఖాస్తు లోని భూమి ప్రభుత్వ సర్వే నెంబర్ లో ఉంటే ఆర్ఐ లు రిజెక్ట్ చేయాలని చెప్పారు. బఫర్ జోన్ లేదా నీటి వనరులకు సమీపంలో ఉంటే ఇరిగేషన్ ఏఈ లు రిజెక్ట్ చేయాలని సూచించారు. గతంలో ప్రజలు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తూ చేసుకుని ఉండి అప్రూవల్ మెసేజ్ పొందినట్లు అయితే వెంటనే డబ్బు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ సూచించారు. ఇలా చేయడం ద్వారా బిల్డింగ్ అనుమతికి 1.5 రెట్లు తక్కువ ఖర్చు అవుతుందని సూచించారు. మునిసిపల్ కమీషనర్ లు దృష్టి పెట్టి ఆర్ఐ, నీటి పారుదల ఏఈ లతో సమన్వయము చేసుకొని త్వరతగతిన ఎల్ ఆర్ఎస్ దరఖాస్థులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్లు, ఆర్ ఐ లు, వార్డ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి గ్రంధాలయానికి రాష్ట్రస్థాయి గుర్తింపును తీసుకొస్తాం

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):

వనపర్తి గ్రంథాలయంకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తిలో ఉన్నటువంటి గ్రంథాలయా అభివృద్ధి కొరకు కోటి రూపాయలు స్టైషల్ ఫండ్స్ ను కేటాయించామన్నారు. రెండు రోజుల లో ప్రొసీడింగ్ కాపీని గ్రంథాలయ చైర్మన్ కు అందజేస్తామన్ని అన్నారు. గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తాం అని హామీ ఇచ్చారు.

# దళితులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**-డి ఎస్ పి ఎస్ అధ్యక్షుడు కొమ్ము భరత్**



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 17 :**

పాపగల్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా కుల వివక్షతో దళితులను అవమానించి కులం పేరుతో దూషించి చెప్పులతో దాడి చేసి దళితవాడ దాకా తరిమి కొట్టిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తాడూరు మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నాలో కొమ్ము భరత్ మాట్లాడుతూ బాధితుల పట్ల నిలబడాల్సిన పోలీసు యంత్రాంగం దోషుల పట్ల అనుకూలంగా వ్యవహరించి రాజీ కోసం ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నా పోలీస్ యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని పిటీషన్ ఇచ్చిన వెంటనే కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించాల్సిన పోలీసులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు.తక్షణమే దోషులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రాము,బంగారయ్య,శివుడు,జక్కయ్య,గడ్డం విజయ్,ఓంప్రకాష్,నరేందర్,శివ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓను సన్మానించిన రైతులు



**-ఎందుకు సన్మానించవలసి వచ్చింది**

**గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17**

:జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ ఆర్డీఓను సన్మానించిన రైతులు ఎందుకు సన్మానించవలసి వచ్చింది అనే విషయంలో కి వెళితే గత 2017 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్నటువంటి ఫైలన్ పుర్తి చేసి రైతుల సమస్యలను తీర్చడంతో.గద్వాల జిల్లా పరిధిలోని ఆయా మండలంలోని పలుగ్రామాల రైతులు ఆర్డీఓ రామచందర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గత 8 సంవత్సరాల పాటు భూముల సమస్యతో బాధపడుతున్న రైతుల సమస్యలనుపరిష్కరించడంలో ఆర్డీఓ కృషితో రైతులకు ఎంతో మేలు జరిగిందని రైతులు సంతోషంవ్యక్తం చేశారు. ఈ ఆర్డీఓ ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగింది ఇలాంటి ఆర్డిఓ మా గద్వాల జిల్లాలో ఉండడం చాలా సంతోషం గా ఉంది అని రైతులు తెలపడం జరిగింది.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు



**జహీరాబాద్, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండలం చిలే మామిడి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఝరాసంగం ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గొల్ల రాములు మతిస్థిమితం లేకుండా రెండు మూడు సార్లు ఇంటి నుంచి వెళ్ళిపోయి తిరిగి వారం రోజులు ఎక్కడ ఉండి ఇంటికి వచ్చేవాడు. మానసిక స్థితి సరిగా లేనందున ఉస్మానియా ఎర్రగడ్డ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఈనెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా అతని ఆచూకీ లభించకపోవడంతో బుధవారం నాడు గొల్ల రాములు భార్య గొల్ల సంగీత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేద విద్యార్థుల కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం






**-విద్యాభివృద్ధి కోసం సేవోద్గం ఫౌండేషన్ కృషి ప్రశంసనీయం**

**-శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

నిరుపేద విద్యార్థుల కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సాయం చేయడం సమాజాభివృద్ధి విద్యాభివృద్ధి తోనే సాధ్యమని అందుకోసం స్వచ్ఛంద సంస్థలు నారాయణఖేడ్ ప్రాంతంలో తమ సహకారం అందించడం అభినందనీయమని నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి అన్నారు. గురువారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ సేవోద్గం ఫౌండేషన్ జయశ్రీ, చంద్రశేఖర్ ఆచార్య, కార్తిక్ సహకారంతో నాలుగు లక్షల విలువగల స్కూల్ బ్యాగులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నారాయణఖేడ్ విద్యాభివృద్ధి కోసం ఇటీవల ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాల శంకుస్థాపన చేశామని త్వరలోనే ఐటిఐ ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే బ్రెస్ట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణను ప్రారంభించామని త్వరలోనే మండల కేంద్రాల పాఠశాలలో విస్తరించేలా కృషి చేస్తానన్నారు. విద్యాభివృద్ధిలో ఆయా పాఠశాలలో గురుకులాలలో వస్తున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకున్నామని అన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. సేవోద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్హేర్ అనాధ అమ్మాయికి ఇల్లు కట్టించడం కరోనా సమయంలో ఇతర సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహన్, ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ ,సేవోద్గం బాధ్యులు చంద్రశేఖర్ ఆచార్య , లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు, సభ్యులు జైపాల్ రెడ్డి,రాజ్ కుమార్,మల్లేశం, హమీద్, ఉపాధ్యాయులు రాజయ్య, రాజశేఖర్,గురునాద్ తదితరులు ఉన్నారు.

# కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

**జహీరాబాద్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి న్యూస్ )**

కర్ణాటక రాష్ట్రం నుండి ప్రతిరోజు మన తెలంగాణ రాష్ట్రంలోకి జహీరాబాద్, హైదరాబాద్ తదితర పట్టణాలలకు కర్ణాటక రాష్ట్ర వందలాది బస్సులు వస్తూ పోతూ ఉంటాయి. ఈ తరుణంలో డ్రైవర్ల జాగ్రత్త వల్లనో లేదా ఆ బస్సులకు వేగ పరిమితి లేనందు వలన డ్రైవర్లు త్వర త్వరగా తమ గమ్యాలకు చేరుకోవాలని వాహనాలను అతివేగంగా నడిపిస్తూ అనేకమైన రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఈ ప్రమాదాల వల్ల మన రాష్ట్ర ప్రజలు ఎందరో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మరి కొందరు వికాలాంగులుగా మారిపోతున్నారు .గత కొన్ని రోజులుగా తరచూ కర్ణాటక బస్సు డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు చేస్తూ ఎందరో ప్రాణాలు గాలిలో కలుపుతున్నారు గత కొన్ని రోజుల క్రితం గణేష్ పూర్ గ్రామస్తులు ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి కర్ణాటక బస్సు ఢీకొనగా అక్కడి కక్కడే ప్రాణాలు వదలడం జరిగింది. అదే విధంగా దిడిగి కొత్తూరు గ్రామానికి చెందిన ఒక కుటుంబం ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తుండగా కర్ణాటక బస్సు ఢీకొట్టడంతో వారు మరణపు అంచునకు వెళ్లి అనేక గాయాల పాలై కొన్ని రోజులు ఆస్పత్రిలో చికిత్స చేసుకొని ఇటీవలే కోలు కోవడం జరిగింది. అదేవిధంగా జహీరాబాద్ పట్టణం క్రిస్టియన్ కాలనీ అల్లిపూర్ వాస్తవ్యురాలైన పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సువర్ణ డేవిడ్ మరియు బాబు అనే ఇంకొక వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రార్థన నిమిత్తం చర్చికి వెళుతున్న క్రమంలో అల్లిపూర్ దర్గా సమీపంలో జాతీయ రహదారిపై కర్ణాటక బస్సు బలంగా ఢీకొట్టడంతో ఆవిడ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని నాల్కల్ మండల గంగ్వార్ చౌరస్తా వద్ద గంగ్వార్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, యువకులు కలిసి అటువైపుగా వెళ్తున్న కర్ణాటక బస్సులను ఆపి వారి చేతికి గులాబీ పువ్వులు ఇచ్చి శాలువాతో సన్మానం చేసి బస్సులు నడుపు తున్నప్పుడు జాగ్రత్తగా నడపాలని మీ అజాగ్రత్త వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు కావున వాహనాన్ని జాగ్రత్తగా నెమ్మదిగా నడపాలని, మీ ఇంటి వద్ద కూడా మీ వారు మీ కొరకై వేచి ఉంటారు. కావున సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు తమ తమ గమ్యాలకు చేర్చాలని మర్యాదపూర్వకంగా, ప్రేమతో సన్మానం చేసి డ్రైవర్లకు కండక్టర్లకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హద్నూర్ సిఐ హనుమంతు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గణేష్ పూర్ నాయకులు మల్లప్ప, పోతుల వినోద్ కుమార్, బలరాం రెడ్డి, రంజిత్, న్యమతబాద్ రాజు, భీమప్ప, గ్రామ కార్యదర్శి వివేక్ గౌడ్, ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు, యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన ఘని మహర్షి వాల్మీకి

**-ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి)

మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమరం భీం వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటాలకు పూలమాలలు వేసికలెక్టర్ నివాళులర్పించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి చిత్రపటాలకు పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని.. దాని ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని. మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని.. మహర్షి వాల్మీకి అని కలెక్టర్? పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని..అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు .అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలలో నిర్వహించారు. ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్ అని జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు.తమ భూమిలో తమదే అధికారం అని (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీసీఈఓ.ఎల్లయ్య,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా బాలకృష్ణారెడ్డి

**-స్వగ్రామం పర్వతాయిపల్లి లో హర్షాతి రేకాలు**



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 17:

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల పరిధిలోని పర్వతాయపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణా రెడ్డి నియామకం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు ఆయన స్వగ్రామం పర్వతాయపల్లిలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతు కుటుంబంలో జన్మించిన ఆయన అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానానికి చేరుకున్నారు.పర్వతాయిపల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి ముత్యాలమ్మ దంపతులకు నలుగురు కుమారులు,ఆరుగురు కుమార్తెలు కాగా నాలుగో కుమారుడైన బాలకృష్ణారెడ్డి పదవ తరగతి వరకు పక్క గ్రామమైన కుమ్మెర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి వనపర్తి శ్రీకృష్ణదేవరాయ కళాశాలలో ఇంటర్మీడియట్,హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసి అనంతరం ఢిల్లీలోని జేఎన్టీయూలో ఎల్ ఎల్ ఎం, పీహెచ్డీ పూర్తి చేసి నల్సార్ యూనివర్సిటీలో ప్రొఫెసర్,రిజిస్ట్రార్ విసిగా పనిచేశారు.ప్రస్తుతం బీటెక్ మహేంద్ర యూనివర్సిటీలో డీన్గా విధులు నిర్వహిస్తున్నారు.కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల అటు గ్రామ ప్రజలు,ఇటు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదుచేసుకోవాలి






**- జిల్లాలో తహసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాల ఏర్పాటు**
**-తహసిల్ లో ఓటు హక్కు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్**

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం,ఉమ్మడి మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన జిల్లాలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. 1.11.2021 కంటే ముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్ట భద్రులు, డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి ,పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ అవసరం ఉంటాయన్నారు. అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా %ఎవశీవశ్రీఱశ్రీఅఎ్తుఱఖ.అఱఎ.అఱ% అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు.

# టాస్క్ ఫోర్స్, మద్దూరు పోలీసుల దాడులలో

**- రూ.58,725/- గుట్కా ప్యాకెట్ల పట్టివేత:ఎస్సై రామ్ లాల్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్17

:నారాయణపేట జిల్లా మద్దూర్ టౌన్ లో గుబ్బ నరసింహయ్య శెట్టి అనే వ్యక్తికి చెందిన సప్తగిరి కిరాణం షాప్ లో ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా,గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మద్దూర్ పోలీసులు దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది.అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 58,725/- రూపాయలు ఉంటుందని కిరాణా షాప్ ఓనర్ గుబ్బ నరసింహయ్య శెట్టి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామ్ లాల్ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను ఎవరైనా నిల్వ ఉంచిన ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రామ్ లాల్ హెచ్చరించారు.

## వాల్మీకి మహర్షి జయంతిని రామారం గ్రామంలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని రామారం గ్రామంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి రచించినటువంటి రామాయణాన్ని గుర్తు చేసుకొని కుల సంఘ నాయకులు స్మరించుకున్నారు. వాల్మీకి బోయ సంఘ అధ్యక్షుడు మన్నె రాజు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి అందరి దృష్టిలో చిరస్థాయిగా నిలిచిపోయాడని పేర్కొన్నారు. మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మన్నె రాజు ఉపాధ్యక్షుడు మన్నె శ్రీనివాస్ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నర్సరీలను సిద్ధం చేయండి

**– ఎంపీడీవో బి యాదగిరి.**



**జగదేవపూర్,అక్టోబర్17(ప్రజాజ్యోతి)**

వచ్చే సంవత్సరానికి హరితహారం లో భాగంగా మొక్కలు నాటడానికి ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలను సిద్ధం చేయాలని జగదేవపూర్ మండలం ఎంపీడీవో బి యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి యాదగిరి ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 3000 నుండి 6000 వరకు మొక్కలను పెంచే విధంగా నర్సరీలను సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఈత, తాటి, మునగ, పలు రకాల పూలు పళ్ళ మొక్కలను పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించేందుకు వాష్ అండ్ వార్డ్స్ ను ఎంపిక చేయాలని అన్నారు. వచ్చే వానకాలానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో కలిపి సుమారు 1, 03,500 మొక్కలు నాటే విధంగా నర్సరీలను పెంపకం చేయాలని అన్నారు. హరితహారం లో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీల జాబు కార్డులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా లింక్ చెపించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో రక్షిత మంచినీరు అందేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని, ప్రతి వాడ పరిశుభ్రంగా ఉండేట్లు ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టాలని అన్నారు కార్యక్రమంలో. మండల పంచాయతీ అధికారి ఎండి. ఖాజ మొయినొద్దీన్. ఉపాధి హామీ ఏపీవో శైలజ, ఈసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ,కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి





**జగదేవపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి)**

పెండింగ్ డి. ఏ లు చెల్లించి, కేజీబీవీ ఉపాధ్యాయులు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదులో భాగంగా జగదేవపూర్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, తదితర పాఠశాలను సందర్శించి, ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాలని, రావలసిన ఐదు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2018 నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఉపాధ్యాయ, ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మంజూరు అయిన స్కావెంజర్ నిధుల్ని వెంటనే సంబంధిత పాఠశాలల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే చేకూర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేసే ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రైమరీ పాఠశాల పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ, ఎస్జిటి ఉపాధ్యాయులకు అందరికీ ఎల్ఎఫ్ఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు లేకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లుల్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. సంవత్సర కాలం నుండి జిపిఎఫ్ లోన్స్ , మెడికల్ బిల్స్, గ్రాడ్యుటి పెన్షన్ సంబంధించిన డబ్బులు అన్నిటి కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు రిటైర్ కాగానే రావాల్సిన సౌలాభ్యాలు అన్నీ వెంటనే చెల్లించాలని, మూడు సంవత్సరాల బాండ్ లేదా ఆలస్యంగా డబ్బులు రిలీజ్ చేయడం మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, పోచయ్య, జిల్లా నాయకులు నేతి.శంకర్, తులసిదాస్, సోమాచారి, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులో పుల్లయ్య మరణం కుటుంబానికి తీరని లోటు

**-మండల పార్టీ అధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ మాజీ సర్పంచ్ లీలాదేవి వెంకటేశం**



**తొగుట అక్టోబర్17( ప్రజా జ్యోతి ):**

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పంది రాజు గారు ఆ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాళ్ళ కుటుంబానికి ఏళ్ల వేళలా తోడు ఉంటాం అని హామీ ఇచ్చారు పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి సీనియర్ నాయకులు బెజ్జనబోయిన రాములు, పోతరాజు రవీందర్ ఏళ్ళం,కళేపు రాజు,స్వామి చరణ్,మురళీ,యువజన నాయకులు ప్రశాంత్ తదితరాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**-మాజీ ఎంపిటిసి కంకణాల నర్సింలు**



**తొగుట అక్టోబర్ 17( ప్రజా జ్యోతి):**

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం మాజి ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పుల్లయ్య మరణించడం చాలా బాధాకరం చిన్న వయసులో మరణించడం కుటుంబానికి తీరని లోటు వారి కుటుంబాని పరామర్శించి వారికి ఆర్థిక సాయం 2500 చేయడం జరిగింది అలాగే కత్తుల రమేష్ వారి కుటుంబానికి 2000 ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో సందీప్. ప్రశాంత్. భీమరి స్వామి. ఈప్ప స్వామి. బండారు సత్తయ్య. ఎర్రోళ్ల చంద్రం. తదితరులు పాల్గొన్నారు

# మహిళలు మార్పు..నవ సమాజం సాధ్యం

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దయానంద్ రెడ్డి

జగదేవపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి)

ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితం అయ్యారు..నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. కానీ ఇంకా రాజకీయ రంగంలో మాత్రం కొంత వెనుకబాటులోనే ఉంటున్నారు. రిజర్వేషన్ ల పరంగా సతులకు పదవులు రాగా పతులు పెత్తనం చేస్తున్న సందర్భాలు కోకొల్లలు. మహిళలు మారితేనే నవ సమాజం సాధ్యమవుతుంది.. భవిష్యత్ తరాలకు మహిళల మార్పు దిక్సూచిగా కావాలి..ఒక పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది అన్నది ఎంత నిజమే..భావితరాల భవిష్యత్ కు మహిళల మార్పు కనువిప్పు కానున్నదనే చెప్పాలి. మహిళలలో కొంత అవగాహన లోపం వల్ల కొన్ని రంగాల్లో నేటికి పోటీ పడలేక పోతున్నారు. వ్యవసాయ పనుల్లో కలుపు తీత పనులకు పరిమితం అయినా మహిళలు ప్రస్తుతం నాగలి పట్టి దుక్కి దున్నే స్థాయికి చేరుకున్నారు. ఇలా వ్యవసాయ పనులన్నీ పురుషులతో సమానంగా చేస్తున్నారు. ఇతర రంగాల్లో కొంత మాత్రమే పోటీ పడుతున్నారు. దీనికి కారణం చదువు లేకపోవడమే..నేటి ఆడ పిల్ల రేపటి ఇంటికి తల్లి..ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు ఇదీ అర్థం చేసుకుని చదువుకున్న ఇల్లు అన్ని రంగాలుగా బాగుపడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వాలు కూడా ఇంటికి యజమాని మహిళలనే చేసి పథకాలను వారి పేరు మీదనే అందిస్తున్నాయి. అందుకు మహిళలు మారాలి..నవ సమాజ స్థాపనకు శ్రీకారం చుట్టాలి.మార్పు మన నుండే ప్రారంభం కావాలిమహిళలు ఆ ఒక్క అడుగు మన గ్రామం తిగుల్ నుండి ప్రారంభించాలని నా అభిప్రాయం. మన గ్రామానికి జిల్లా వ్యాప్తంగా మంచి పేరుంది ఇప్పటివరకు మన గ్రామ మహిళలు చాలా రంగాలలో పనిచేయుచున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మహిళలు తెలంగాణ పోరాట సమయంలోనే వారి భర్తలు ఉద్యమంలో పనిచేయుటకు ఇచ్చిన తోడ్పాటు వల్లనే కీర్తిశేషులు శిలుముల విఠల్ రెడ్డి నర్సాపూర్ గారు, శ్రీ కె నారాయణ రెడ్డి సంగారెడ్డి గారు, ఎంకే మొయినుద్దీన్ మంగోల్ గారు, అలాగే పీర్లపల్లి మల్లారెడ్డి గారు, కామ్రేడ్ యూ సుబేధీర్ గారు, యూసుఫ్ దిన్ గారు పేరుతో పాటు తర్వాత కాలంలో కామ్రేడ్ బాలకృష్ణ రెడ్డి గారు, కాంగ్రెస్ సిరాజుద్దీన్ గారు ,వారి ఉద్దేశపూర్తిని కొనసాగించినారు. అలాగే తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల కమలాదేవి గారు, మెదక్ లో ఆనంద్ బాయ్ గారు, ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని మహిళలకు ఆదర్శంగా నిలిచినారు. పై నాయకులు అందరికీ కూడా వారి సహచరులైన భార్యల సహకారం లేకుండా ఏది సాధ్యం కాలేదు. మహిళలనుకుంటే సాధ్యం కానిది లేదు కానీ తీసుకునే నిర్ణయాలపై పూర్తి అవగాహన అవసరం మన గ్రామం పక్కన బస్వాపూర్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా మొత్తం మద్యము అమ్మకము బందు చేసి ఎంతో ప్రశాంతంగా ఆ గ్రామం ఉన్నది. ఇది వాస్తవం కానీ మన గ్రామంలో ఇప్పటికే మద్యానికి బానిసలై సుమారు 200 మంది వరకు మహిళలు వితంతువులుగా జీవిస్తున్నారు.



వీరి బాధలకు ఎవరు బాధ్యులు విపరీతంగా మద్యం అమ్మకం ప్రోత్సహించిన ప్రభుత్వానికి కాదా అందుకే మహిళలు రాజకీయంగా చైతన్యవంతులై మన గ్రామాన్ని ఆదర్శంగా మార్చుదామని దానికి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎవరి నుండి కూడా ఎలాంటి ప్రతిఫలం తీసుకోకుండా మన విలువైన ఓటును ఇష్టం ఉన్న వారికి వేసి మన చైతన్యము చాటుకుందాం. పోటీ అభ్యర్థులు కూడా వారు ఎన్నికైతే గ్రామానికి ఏమి మంచి పనులు చేస్తారో వారి కార్యాచరణ ఏమిటో అందరూ ఒకే వేదిక పైనుండి ప్రకటించి ఓట్లు అడగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి మహిళల మద్దతు చాలా అవసరం కాబట్టి మహిళలు ఆలోచించండి.. చర్చించండి.. మంచికి మద్దతు ఇవ్వండి..! ఈ విషయంలో ముఖ్యంగా మహిళా గ్రూపులు నిర్వహిస్తున్న మహిళ సంఘాల నాయకురాలు సంఘ సభ్యులు మార్పులో మీరు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. గ్రామానికి మంచి జరుగుతుందని నా ఉద్దేశం. అలాగే మనకు ఎన్నికల్లో నాయకుల ఇచ్చే కొద్దిపాటి డబ్బు తదితర ప్రలోభాలు మన జీవితాలను ఐదు సంవత్సరాలు వారికి తాకట్టు పెట్టిన వారు అవుతాం ఓటు విలువ ఇప్పటికీ మనము గుర్తించకపోవడం బాధాకరం. ఎందుకంటే ఒక వ్యక్తి ఒకసారి ఓటు వేసిన తర్వాత అదే వ్యక్తి మరలా ఓటు వేయాలంటే కోటి రూపాయలు ఇచ్చిన ఓటు వేయనివ్వరు. అంటే మన ఓటు విలువ కోటి రూపాయల కన్నా ఎక్కువ అన్నమాట. కాబట్టి అందరు కూడా ఆలోచించాలి మహిళలు రాజకీయాలను అర్థం చేసుకోలేకపోతే సమాజము బాగుపడదు. ఒక ఇంట్లో మహిళ విద్యావంతురాలు అయితే ఆ ఇల్లంతా విద్యావంతులతో విరాజిల్లుతుంది. ప్రస్తుతము పదవ తరగతి నుండి పై చదువులు చదివిన వారు వారి కుటుంబాల్లో చెప్పండి పక్కవారితో ఈ విషయాలను పంచుకోండి తప్పనిసరిగా మీ సహకారము ఈ అంశంలో ఉంటుందని ఉండాలని ఆశిస్తున్నాను.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

-అధికారంలో నిరుత్సాహం చెందవద్దు

-కార్యకర్తలకు భరోసా కల్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆపద సమయంలో ఎల్లప్పుడు అండగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యాకటి కిష్టయ్య గత ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కిష్టయ్యకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ మంజూరు చేసిన రూ. 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ బీమా చెక్కును గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన నిరుడు సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో



దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ తాజా మాజీ ఎంపీటీసీసిలఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

-ఇందిరమ్మ కమిటీలు కాదు... కాంగ్రెస్ కమిటీలు

-బీ ఆర్ఎస్ నాయకులు సాయిప్రేమ్ సామల్ల, మొహమ్మద్ చాంద్, పుల్లూరి నరేశ్, మజర్



సిద్దిపేట ప్రజాజ్యోతి :

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించలేదు అని బి ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సాయిప్రేమ్ సామల్ల, మొహమ్మద్ చాంద్, పుల్లూరి నరేశ్, మజర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల విషయంలో అనవసరమైన రాజకీయం చేయొద్దని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేయడానికి మాత్రమే ఈ ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని గుర్తు చేశారు. మీ సొంత ప్రయోజనాల కోసం కావాలంటే మీ గాంధీ భవన్ లో కమిటీలు వేసుకోండి అంతేకానీ ప్రజలను మోసం చేస్తాం , అర్హులకు అన్యాయం చేస్తామంటే చూస్తూ ఊరుకోము అని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారిని తీసుకొని అర్హులకు అన్యాయం చేస్తే బి ఆర్ ఎస్ పార్టీ తరఫున న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు . గత ప్రభుత్వం గృహ లక్ష్మి పథకంలో భాగంగా ఇచ్చిన ప్రొసీడింగ్ లను పరిగణనలోకి తీసుకోవాలి అని తెలిపి , ప్రొసీడింగ్ అందుకున్న వారు ఇంటి నిర్మాణం కూడా చేసుకున్నారని , అలాంటి వారికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పుల్లయ్య మరణం బాధాకరం

- జీడిపల్లి రాంరెడ్డి



తొగుట అక్టోబర్17 (ప్రజా జ్యోతి):

మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన పుల్లనోల్ల పుల్లయ్య (35) మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యం తో బాధపడుతూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ పుల్లయ్య బుధవారం మరణించాడు..వెంకట్రావుపేట లో ఆయన మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబీకులను ఓదార్చి తన వంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరుకున్నారు.పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు,లక్ష్మణ్, ఎర్రోళ్ల చంద్రం, కల్లెపు నరేష్, పులిగారి స్వామి, రాంబాబు, స్వామి, శ్రీనివాస్, జహంగీర్, అజాం, యాదగిరి తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు




తొగుట అక్టోబర్17 (ప్రజా జ్యోతి):
మండలంలోని వెంకట్రావుపేట లో పుల్లనోళ్ల పుల్లయ్య అకాల మరణం పట్ల పదవ తరగతి స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ: 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షనీయం

- వి ఫుడ్ జంక్షన్ ను పునః ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):
యువత వ్యాపారం వైపు మొగ్గు చూపడం హర్షణీయమని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్ తమ సోదరుడు వినోద్ గౌడ్ తో కలిసి వికారాబాద్ పట్టణంలోని కమలా నగర్ కాలనీ లో వీ ఫుడ్ జంక్షన్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ రెస్టారెంట్ ను గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలికి విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ యువత వ్యాపారం వైపు మొగ్గుచూపడం హర్షనీయమని కొనియాడారు. ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి కృషి చేయాలి







-మౌళిక వసతులు లోపిస్తే చర్యలు తప్పవు
-పాఠశాలల్లో క్రీడా దుస్తులు పంపిణీ, కాన్గల్ లో వైకుంఠ రథం, ఫ్రీజర్ ప్రారంభించిన
-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట అక్టోబర్17 (ప్రజా జ్యోతి) :
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలం లోని కాన్గల్ లో ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సహకారం తో విద్యార్థులకు క్రీడా దుస్తులు, మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం, ఫ్రీజర్ ను, .పెద్ద మాసాన్ పల్లి లో పాఠశాలలో బి ఆర్ ఎస్ యువ నాయకుడు పన్యాల ప్రవీణ్ రెడ్డి సహకారంతో విద్యార్థుల కు క్రీడా దుస్తులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు మోజు తో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని విచారం వ్యక్తం చేశారు. కాన్గల్ పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, తనవంతుగా సహకారం అందిస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా పలువురికి సీఎం సహాయక నిధి ద్వారా చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, నాయకులు వేల్పుల స్వామి,కంది రాంరెడ్డి, సుతారి రమేష్, కొమ్ము శరత్, చంద్రా రెడ్డి,పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,మంగ నర్సింలు, యాదగిరి, అల్వాల రాజి రెడ్డి,మధుసూదన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మాదాసు అరుణ్ కుమార్, లక్ష్మారెడ్డి, తగరం అశోక్, పులి రాజు, గంగనిగల్ల బాలరాజు, రమేష్, అనిల్, శ్రీధర్, గురువారెడ్డి, భైరాగౌడ్, రాములు, పిట్ల వెంకటయ్య, రాంబాబు, కుమార్, కర్ణాకర్, నర్సింలు, నరేందర్ గౌడ్, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికందులలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన యువ రైతు గోరేటి గురువారెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. విద్యుత్ లూస్ వైర్లు ఉండటంతోనే స్పింకర్ల పైపు కు విద్యుత్ వైర్లు తాకడం తో మరణించాడన్నారు. గురువా రెడ్డి మరణించిన తర్వాత స్తంబాలు వేశారని, ముందు జాగ్రత్త పడితే ప్రాణాలు దక్కేవన్నారు. గురువా రెడ్డి కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ ఎస్ ఇ చంద్రమోహన్ కు ఫోన్ లో ఆదేశించారు..కాన్గల్ లో ఇటీవల మరణించిన ముడికె యాదయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రూ. 2లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ

-ఫీజు రియంబర్స్‌మెంట్ పేరుతో కాలేజీలు మూసి వేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది
-మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట ప్రజాజ్యోతి :
సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కేడం లింగమూర్తి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గురువారం విపంచి ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుగా శ్రీ వేణుగంటి నరసింహ చార్యులు స్మారక జిల్లా గ్రంథాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు కెడం లింగమూర్తి అనంతరం విపంచి ఆడిటోరియంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కెడం లింగమూర్తి తో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తి కి హృదయపూర్వక అభినందనలు అని సిద్దిపేట కి మంచి పేరు తెచ్చేలా పని చేయాలి అన్నారు రూ. 2లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేస్తామన్నారు.రెండో దశలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ సిద్దిపేట ,గజ్వేల్ ,దుబ్బాక నియోజకవర్గాలలో ఏర్పాటుకు ప్రభుత్వం తో మాట్లాడుతా అన్నారు.మూడు నియోజకవర్గాల్లో సిద్దిపేట ,గజ్వేల్ ,దుబ్బాక లో స్థల సేకరణ చేయాలి అని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి సూచించారు.గ్రంథాలయం లకు ప్రభుత్వం పారదర్శకంగా పని చేయాలని నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొత్త చైర్మన్ లను నియమిస్తుంది.అన్నారు.ప్రభుత్వం ఏ పరీక్ష నిర్వహించిన రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా అధిక ఉద్యోగాలు సాధించాలి.అన్నారు.ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నం అన్నారు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి డీఎస్సీ పూర్తి చేశాం అన్నారు.ఫీజు రియంబర్స్‌మెంట్ పేరుతో కాలేజీలు మూసి వేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు.100 కోట్ల రూపాయలు అద్దె బకాయిలు చెల్లించాం అన్నారు లైబ్రరీ విద్యార్థి నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ,సిద్దిపేట ,దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి లు పూజల హరికృష్ణ , చెరుకు శ్రీనివాస్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో పోరాడుతాం

**-ప్రజల నిర్ణయాలు పట్టించుకోరా**

**-అధికారికంగానే కొనుగోలు చేశాం భూ యజమానుల చర్చలు**

**తాండూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:-**

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మాత్రమే వేలం పాట ద్వారా అట్టి భూమిని 06 నవంబర్ 2021న రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సర్వే నెంబర్ 109 లోని మొత్తం 27 ప్లాట్లుగా ప్రభుత్వ భూమిని కొనుగోలు చేశామని నిర్వాహకులు చెప్పారు. దీంతో సిరిగిరిపేట గ్రామానికి చెందిన మొగులప్ప, బిచ్చిరెడ్డి, తడకల వెంకటప్ప, మాజీ ఉప సర్పంచ్ నర్సిములు,ఈడిగి బస్వరాజ్, నరేష్, దంతే శివకుమార్, పలువురు యూత్ సభ్యులతో భూమి కొనుగోలు చేసిన నిర్వాహకులు గ్రామ ప్రజలతో చర్చించిన్నట్లు స్థానిక ప్రజలు చెప్పారు. మా గ్రామానికి సరిహద్దుగా ఉన్నప్పటికీ ఏ అధికారి కూడా కనీస అవగాహన కల్పించలేరని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి



భూమి విషయంలో గ్రామ ప్రజలందరం ఏకమై ప్రభుత్వంతో కొట్లాడుతామని తెగేసి చెప్పారు.

# పర్వత్ పల్లి యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత







**-పాఠశాలకు తాళం వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**

**బషీరాబాద్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో పర్వత్ పల్లి యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల గురువారం రోజు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆరు ఏడు తరగతులు ఉన్న యుపిఎస్ పాఠశాలలో టీచర్లు ఐదు మంది మాత్రమే ఉన్నారు సబ్జెక్టు పరంగా విద్యార్థులకు బోధన కష్టం అవుతుంది కాబట్టి ఆరు ఏడు తరగతులకు బోధించి ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని రిలీజ్ చేయడంతో విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఇబ్బంది ఏర్పడింది అందువలన అన్ని తరగతి లకు ఉపాధ్యాయులను నియమించ లేకపోయినందున విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు తాళం వేసి విద్యార్థులను ఇంటికి పంపడం జరిగింది, సబ్జెక్ట్ పరంగా ఉపాధ్యాయులు వచ్చేంతవరకు మా విద్యార్థులను పాఠశాలకు పంపియమనిఅన్నారు. ఇట్టి విషయంపై మండల విద్యాధికారి చర్య తీసుకొని రిలీవ్ అయిన టీచర్లను సబ్జెక్టు పరంగా నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన షేరి రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ అంబేద్కర్ జ్ఞాన కేంద్రం లో బొంరాస్ పేట్ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరి రాజేష్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతలు గా గురువారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టారు. పిసిసి అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి (పరిగి ఎమ్మెల్యే) ప్రమాణ స్వీకారం చేయించారు. భవిష్యత్తులో జిల్లాలో విజ్ఞానం వెదజల్లే విధంగా అనేక గ్రంథాలయాల భవనాలు, కార్యక్రమాలు, యువకులలో ఉన్నటువంటి జ్ఞానాన్ని గుర్తించి వారికి ప్రోత్సాహం అందిస్తామని, మహిళ సాధికారత కు కృషి చేస్తానని రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, వివిధ నియోజకవర్గాలకు చెందిన ప్రముఖ నాయకులు, బొంరాస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు భూమి పూజ చేసిన

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం బూమి పూజ చేశారు. పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో అర ఎకరా భూమిలో సుమారు రూ. 5 కోట్ల వ్యయం అంచనాతో అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. భవన నిర్మాణం యొక్క ప్లాన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ నాయక్, పరిగి ఎమెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ , ఐ టి ఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, టి జి ఐ ఐ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై భవాని హెూటల్ అశుతోష్ మహదేవ్ బట్టల షాపును ప్రారంభించిన

**-ఆర్ బిఎల్ శ్రీనివాస్ రెడ్డి**






**బషీరాబాద్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు జై భవాని హెూటల్ గౌలి శ్రీకాంత్, అశుతోష్ మహదేవ్ రమేష్ దాదా, లచ్చిరాం యజమాని బట్టల షాపును ఆర్బిఎల్ శ్రీనివస్ రెడ్డి రిబ్బెన కట్ చేసి ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంలో ఆర్బిఎల్ శ్రీనివాస్ రెడ్డిని, మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి,తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మారాజు, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్,కును హెూటల్ గౌలి శ్రీకాంత్, బట్టల షాప్ యజమాని రమేష్ దాదా, లచ్చిరాం శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,నరేష్,హనుమంతు శ్రావణ్ కుమార్,బి చ్చిరెడ్డి,భీమయ్య, నరేష్ చౌహన్ కృష్ణ, రాజు,కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాలలో భయం భయం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 17 :**



వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్నపల్లి గ్రామంలో ఒక రైతు పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం పౌర్ణమి ఉండడంతో మిట్ట మధ్యాహ్నం క్షుద్ర పూజలు చేయడం కలకాలంరేపడం జరిగింది.చుట్టుపక్కల ఉన్న రైతులు భయాందోళనకు గురి కావడంతో జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడ జరిగిన విషయాన్ని పరిశీలించారు.

## అంబేద్కర్ విదేశీ విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**- ఎస్సీ వెల్ఫేర్ అధికారి ఎన్. మల్లేశం**

వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ వీద్యపథకం క్రింద జిల్లాలో అర్హులైన బీటెక్ పూర్తిచేసిన ఎస్సీ అభ్యర్థులు మాస్టర్స్ చదువుట కొరకు ప్రభుత్వము సూచించిన దేశాలలో యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని , న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా దేశాలలో విదేశీ విద్యనభ్యసించాలనుకునే ఆసక్తిగల అర్హులైన వారికీ ఉపకారవేతనము రూ .20 లక్షలు మంజూరుచేయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి. యన్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తేదీ 29-10-2024 వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పేర్కొన్నారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లా వాసులై ఉండాలని బి టెక్ లో 60 శాతం పైగా మార్కులు సాదించాలని అన్నారు. అభ్యర్థులు విదేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో దరఖాస్తు చేసుకొని ఐ-20 పొంది జి ఆర్ ఈ, జిమ్యాట్, టి ఓ ఈ ఎఫ్ ఎల్, ఐ ఈ ఎల్ టి ఎస్ కోర్సులలో అర్హత సాధించాలన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు కలిగి ఉండవలెనని కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు మీ-సేవా ద్వారా పొంది ఉండాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గణపురం శాంత్ కుమార్



**నవాబుపేట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ నూతన కమిటీగా ఏర్పడిన పార్టీ అభివృద్ధి కోసం ప్రజలలో ఎల్లప్పుడూ ఉంటామని మండలంలో పార్టీ బలోపేతం కోసం శాంతి కుమార్ మాట్లాడారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి





**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
వికారాబాద్ జిల్లా పూడూరు గేటు సమీపంలో గురువారం ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొని బైక్ పై ఉన్న ముగ్గురు యువకులలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరోక యువకునికి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మేడికొండ నుండి మన్నెగుడకు బైక్ పై వెళుతున్న ముగ్గురు యువకులు హైదరాబాద్ నుండి పరిగి వైపు వస్తున్న హైదరాబాద్ డిపో కు చెందిన బస్సు ఎదురుగా వచ్చి బైక్ ను ఢీ కొనడంతో బైక్ పై వున్న మేడికొండ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందారు. వారు పూడూరు మండలం మేడికొండ గ్రామానికి చెందిన చిలకమర్రి నవీన్, హర్షవర్ధన్, ప్రవీణ్ గా గుర్తించారు. అనంతరం వీరందరిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 400 మంది ముత్తైదువులకు పాదపూజ నిర్వహించిన



**-శ్రీ శంకర స్వామీజీ**

**బషీరాబాద్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలంలోదామర్ చెడ్ గ్రామంలో గురువారం రోజు భవాని నగర్ శ్రీ అంబా భవాని మాత దేవాలయంలో శ్రీ శంకరా స్వామీజీ ఆశ్రమంలో శరత్ పూర్ణమ సందర్భంగా 400 మంది ముత్తేదు లకు పాద పూజ మరియు అమ్మవారి వస్త్రాలను బహుకరించడం జరిగింది అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ పాటు కర్ణాటక చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,గత ఆరు సంవత్సరాలుగా దేనికి కొరత రాకుండా వందల మంది ముత్తైదులకు అన్నదానం చేసిన అమర్నాథ్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు అమ్మవారి దయ మీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను శంకర స్వామీజీ అన్నారు.



# సీసీ రోడ్ల పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):**
జిల్లాలో ఎంపి ల్యాడ్స్ నిదుల ద్వార చేపట్టిన సి సి రోడ్ల పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుదీర్ కుమార్ పరిశీలించారు. గురువారము జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వికారాబాద్ మండలం మైలారం దేవరాం పల్లి గ్రామం లో ఐదు సి సి రోడ్ల పనులను పరిశీలించారు. గ్రామం లో ఇదు సి సి రోడ్లకు సంబంధించిన పనులు పూర్తి అయినందున కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఏమైనా పనులు పెండింగ్ ఉంటె పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరమ గ్రామంలో అమ్మ ఆదర్శ పాటశాల పనులు, అంగన్వాడి సెంటర్ పనులను ఈ సందర్బంగా పరిశీలించారు. విద్యా బోధనా పై విద్యార్థులతో చర్చించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులని ఆదేశించారు.



# సార్ నాకు న్యాయం చేయండి





బషీరాబాద్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి

సార్ నాకు న్యాయం చేయండి అంటూ ఓ మహిళ పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది ఈ సంఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు గురువారం రోజు చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన దేవి బాయ్ నలుగురు సంతానం ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు చాలా ఏళ్ల క్రితమే దేవి బాయ్ భర్త చనిపోయాడు. దేవి బాయ్ పెద్ద కూతుర్ని నాలుగు ఐదు నెలల క్రిందట అదే గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి చేయడం జరిగింది. కంసాన్పల్లి తండా గ్రామానికి చెందిన యువకుడితో ప్రేమలో పడి భర్త ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఉన్నాడు భర్త ఇంట్లో లేని సమయంలో ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయింది. ఇది గమనించిన భర్త వారి అత్తతో నా పెళ్లి ఖర్చు కట్టాలని టార్చర్ పెట్టడం జరిగింది. ఇట్టి విషయాన్ని దేవి బాయ్ తల్లి గ్రామ పెద్దలతో పంచాయతీ చేశారు. పంచాయతీలో పెళ్లి ఖర్చు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కానీ కొన్ని రోజులైన తర్వాత నీ కూతురు నా కొడుకు మీద ఇష్టంతో వచ్చింది మేము డబ్బులు ఇవ్వను అని అనడంతోనే గురువారం రోజు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చి నాకు న్యాయం చేయండి అని లేకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని అన్నది అది గమనించిన బషీరాబాద్ ఎస్ఐ గఫార్ మా పోలీస్ స్టేషన్లో ఎటువంటి దరఖాస్తు ఇవ్వలేరు రేపు వారిని పిలిపిస్తా అని తల్లి దేవి బాయ్ కి సందయించి చెప్పి పంపించడం జరిగింది.

# దేవాలయాలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి

**– బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి**

చేవెళ్ల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):




దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముత్యాలమ్మ గుడిలో విధ్వంసం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ ఒక వర్గం వారు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఘర్షణలు రేకెత్తి అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులెవరు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా హిందువులంతా ఏకం అయి హిందూ సమాజాన్ని దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపైనే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. హింసను ప్రేరేపించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# సమాన వేతనాలు చెల్లించాలి

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**– అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధ**

చేవెళ్ల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):




అంగన్వాడి కేంద్రాలలో టీచర్లకు సమానంగా వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధ పాల్గొని వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 4000 మంది మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ నాలుగు విడుదల చేశారని జనవరి ఫిబ్రవరి మే జూన్ నెలలో మెయిన్ టీచర్లతో సమానంగా వేతనాలు చెల్లించారని మార్చ్ ఏప్రిల్ జూలై ఆగస్టు సెప్టెంబర్ నెలలో పాత పద్ధతిలోని వేతనాలు చెల్లించారని అన్నారు. ఈ విషయాన్ని ఐసిడిఎస్ అధికారుల దృష్టికి ఐసిడిఎస్ మంత్రి సీతక్క కు యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చామని అన్నారు. మినీ టీచర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలం చెందిందన్నారు. ఐసిడిఎస్ అధికారులను అడిగితే 4,000 మంది మినీ టీచర్ల డేటా ఆర్థిక శాఖ ట్రెజరీ వద్ద అప్డేట్ కాలేదని చెప్పడం హాస్యాస్పదమని ప్రభుత్వ అధికారులు ఐసిడిఎస్ మంత్రి ప్రభుత్వమే మీ చేతిలో ఉందని దీనిని సాకుగా చూపి మినీ టీచర్ల పొట్ట కొట్టడం సరికాదు అన్నారు. వెంటనే ఐసిడిఎస్ అధికారులు రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించి మినీ అంగన్వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉచితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ లోని నాలుగు మండలాల మినీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మోమిన్ పెట్ మండలంలోని తప్పిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యం

మోమిన్ పెట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)



మోమిన్ పేట మండలంలోని కేసారం మల్కొల్ల నాగరాజ్ తండ్రి అంజయ్య(35) సంవత్సరం అతను అదే గ్రామానికి చెందిన ఫయాజ్ యొక్క వ్యవసాయము కు అప్పుడప్పుడు కూలి పని కి వెళ్ళేవాడు అదే మాదిరిగా తేదీ 14.10. 2024 నాడు తాగిన మత్తులో ఉండి ఫయాజు చేనుకు మధ్యాహ్నం వెళ్ళినాడు. నాగరాజు తిరిగి అదే రోజు రాత్రి ఇంటికి రానందున కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నాగరాజు ను వెతుకుచుండగా కేసారం గ్రామ శివారులోని ఫయాజ్ పొలంలో తేదీ 17.10.2024 నాడు ఉదయము 9 గంటలకు వెతుకుతుండగా నాగరాజు యొక్క శవము గుర్తించినారు. కుటుంబ సభ్యుల మరియు మోమిన్ పేట పోలీసు వారి సమాచారం ఏమనగా నాగరాజు తాగిన మత్తులో ఉండి ఫయాజ్ చేనుకు వెళ్లి అక్కడ పొలం పక్కన ఉన్న వ్యవసాయ బావిలో మెట్లు లేని బావిలో నీళ్ల తాగడానికి దిగి ప్రమాదవశాత్తుగా కాలుజారి నీటిలో పడి చనిపోయిన తెలిసినది. మృతుడి యొక్క భార్య అయిన మంజుల ఫిర్యాదు మేరకు మోమిన్ పేట %ూూ×% జయప్రకాష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు శవానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం గురించి మర్పల్లి గవర్నమెంట్ ఆసుపత్రికి పంపినారు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుంటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా పూడూర్ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూడూరు మండలం మేడికొండ కు చెందిన యువకులు రొడ్డు ప్రమాదంలో మరణించడం చాల భాధకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీతో పాటుగా పరిగి ఎమ్మెల్యే వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. మృతి చెందిన యువకుల అంత్యక్రియలకు వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.



## సుభాష్ నగర్ టీటీసీఎస్ నుతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.**



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి )

ఈ సందర్భంగా నుతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంతటి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులకు శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు కర్రెగోని రాజేష్, జె.నరసింహ గౌడ్,ఎం.నాగభూషణం, పద్మజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి కాలనీ,బస్తి సమస్యలను వారి దృష్టి తీసుకువచ్చారు.

## వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి )

వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## భూవివాదంలో ఇద్దరికీ రెండు నెలల జైలు శిక్ష

యాచారం, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):

ఫిర్యాదుదారుని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి నష్టం కలిగించిన ఓ భూవివాదంలో తల దూర్చిన ఇద్దరు వ్యక్తుల్ని కోర్టు నిందితులుగా గుర్తించి శిక్షించింది. గురువారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు మండలం మీరా?న్పేట్ గ్రామానికి చెందిన ఎరగండిండ్ల పెద్ద ఈదయ్య, ఎరగడిండ్ల సత్తయ్య వీరు ఇరువురు ఓ ఫిర్యాదుదారుని భూమిలో అక్రమంగా ప్రవేశించి నష్టం కలిగించారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం 16వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి హిమబిందు ఈదయ్యను ఎ -1 నిందితునిగా, సత్తయ్యను ఎ -2 నిందితునిగా గుర్తించారని స్పష్టం చేశారు. నిందితులుగా పేర్కొనబడిన ఒక్కొక్కరికి రూ. 2,500లు జరిమానాతో పాటు 2 నెలల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

## సమాజంలో కవులు కళా కారుల పాత్ర కీలకం: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

**-కవులను ఘనంగా సత్కరించిన జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):

సమాజాన్ని చైతన్యవంతంగా తీర్చిదిద్ది,ప్రజలను విజ్ఞానవంతులుగా చేసేందుకు కవులు, కళాకారుల పాత్ర కీలకమైనదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నల్లగండ్ల హుడా కాంప్లెక్స్ లో శేరిలింగంపల్లి సాహితీ , సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం,కవుల ఇష్టా గోష్టి కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమాజంలో ప్రజలను అన్ని రంగాల్లోనూ చైతన్యవంతం చేసేందుకు కవులు కళాకారులు రచయితలు ప్రముఖ పాత్ర వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి,అన్యాయాలను ప్రశ్నించడం,ఉద్యమించటం కవులు,కళాకారుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఎందరో కవుల స్ఫూర్తితో ప్రపంచం సంస్కరించబడుతూ ముందుకు సాగుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి అధ్యక్షురాలు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి సభాధ్యక్షులుగా వ్యవహరించగా అధ్యక్షులు మోటూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా ఆధ్వర్యంలో కవుల ఇష్టాగోష్టి కార్యక్రమం జరిగింది.. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్,ప్రముఖ పారిశ్రామికవేత్త వినోద్ గౌడ్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు



తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రభృతులు హాజరై శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి భవిష్యత్తు కార్యాచరణ, సాహిత్య, సాంస్కృతిక కళా వికాసం, అభ్యున్నతి అనే అంశంపై డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు,,భమిడిపాటి వెంకటేశ్వరరావు,,డాక్టర్ దూత రామకోటేశ్వరరావు,, సుమ చంద్ర ,డి. వి.ఆర్. మూర్తి,సిహెచ్. రంగనాయకమ్మ, కొలచన విజయభారతి,కందే సుప్రియ,సత్యవీణ మొండ్రేటి,మోదేపల్లి శీనమ్మ,ఉషారాణి,కవి మొగలిమాల,గుండ్ల నారాయణ, కందూరు చంద్రప్రకాష్ గుప్త పలువురు కవులు, కళాకారులు తమ సలహాలు,సూచనలను అందించారు. సంస్థ ఉపాధ్యక్షులు జెవి కుమార్ వందన సమర్పణ చేశారు.ప్రముఖ కవి దూత రామ కోటేశ్వరరావు రచించిన సభకు నమస్కారం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.అనంతరం కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్న కవులను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలువురు కవులు, కళాకారులు రచయితలు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

**-గీతం ఛేంజ్-మేకర్స్-లో పిలుపునిచ్చిన కొల్లం ఎంపీ ఎన్.కె.ప్రేమచంద్రన్**

పటాన్ చెరు/అక్టోబర్17(ప్రజాజ్యోతి)




జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయాలను యువత సీరియస్-గా తీసుకోవాలని కొల్లం లోక్-సభ సభ్యుడు, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి ఎన్.కె. ప్రేమచంద్రన్ పిలుపునిచ్చారు. ఛేంజ్-మేకర్స్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం ఆయన అతిథిగా పాల్గొన్నారు. పరివర్తన కార్యక్రమాలపై దృష్టి సారించి, నాయకత్వం, భారతదేశ భవిష్యత్తుపై తనకున్న లోతైన అవగాహనను గీతం విద్యార్థులతో పంచుకున్నారు. జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయ వ్యవహారాల పట్ల యువత విముఖత చూపడం సరికాదన్నారు. రాజకీయ, పార్లమెంటరీ విషయాలలో వారికి అవగాహన కల్పించడం అవశ్యమని, అటువంటి చొరవ ఫలవంతమైన ఫలితాలను ఇస్తుందని, అంతిమంగా జాతి శ్రేయస్సు కోసం పార్లమెంటరీ, రాజకీయ వ్యవస్థలను బలోపేతం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.చర్చల ఆధారంగా పార్లమెంటులో ప్రైవేటు సభ్యుల తీర్మానం ప్రభుత్వ విధానాన్ని ఎలా ప్రభావితం చేసిందో వివరిస్తూ, తన స్వీయ అనుభవాన్ని ప్రేమచంద్రన్ పంచుకున్నారు. రాజకీయ సంకల్పం, పట్టుదల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పార్టీ బలంతో సంబంధం లేకుండా ప్రభావవంతమైన మార్పును సాధించవచ్చని పేర్కొన్నారు. వార్డు సభ్యుని స్థాయి నుంచి, ఎమ్మెల్యే, మంత్రిగా, ఐదుసార్లు ఎంపీగా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేమచంద్రన్ తన విజయానికి కృషి, అంకితభావమే కారణమన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉండటం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటం తప్పనిసరని, ఇది వారి గుర్తింపు, మద్దతును సంపాదించడానికి కీలకమన్నారు. పార్లమెంటు సభ్యునిగా తన రోజువారీ కార్యకలాపాలపై మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రసంగాల కోసం సమగ్ర పరిశోధన, వాటి తయారీ ప్రాముఖ్యతను చెప్పారు.




రాజకీయాలను సీరియస్-గా తీసుకోవాలని యువతరాన్ని ప్రోత్సహిస్తూ, అంకితభావంతో వారు గణనీయమైన ప్రభావాన్ని చూపగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.పర్యావరణ సమస్యలను, ముఖ్యంగా వాయనాడ్ కొండచరియలు విరిగిపడటం, పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ యొక్క తక్షణ అవసరాన్ని చెప్పారు. కేరళలో తలెత్తిన కోకా-కోలా ప్లాంట్ వివాదంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, పర్యావరణ సమస్యలు పారిశ్రామిక ప్రయోజనాల కోసం తరచుగా రాజీ పడటం, ముఖ్యంగా అట్టడుగు వర్గాలను ప్రభావితం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నిరాకీయ సంస్కరణల ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశంలో కమ్యూనిజం వైఫల్యం గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, చారిత్రక అవలోకనాన్ని ప్రేమచంద్రన్ అందించారు. ఈ ఉద్యమం భారతదేశ ప్రత్యేక రాజకీయ, సామాజిక, భౌగోళిక సందర్భాన్ని తగినంతగా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మనదేశ చరిత్రలో (క్విట్ ఇండియా ఉద్యమం) కీలక ఘట్టాలలో ప్రధాన స్రవంతి జాతీయ రాజకీయాల నుంచి కమ్యూనిజం వేరుపడడం, దాని ప్రాభవాన్ని కోల్పోవడానికి దారితీసిందన్నారు. కృత్రిమ మేధస్సు, సమాచార సాంకేతికత పెరుగుదలతో సహ మారుతున్న ప్రపంచ దృశ్యానికి అనుగుణంగా మారడంలో కమ్యూనిజం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ సమన్వయంగా చేయగా, గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ వందన సమర్పణ చేశారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుతో కలిసి ఆయన అతిథిని సత్కరించారు. కేరళలోని అత్యంత నిజాయితీ గల నాయకులలో ప్రేమచంద్రన్ ఒకరని శ్రీభరత్ కొనియాడారు. ఆయన సుదీర్ఘ సేవ, రాజకీయ వర్గాలలో ఆయనకు లభిస్తున్న గౌరవాలను ఎత్తిచూపారు. విలువైన విషయాలను గీతం విద్యార్థులతో పంచుకోవడానికి సమయం ఇచ్చిన ప్రేమచంద్రన్-కు శ్రీభరత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదు:మేయర్ అమర్ సింగ్

-నిరాధార ఆరోపణలు సరికాదు - వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయి
-కార్పోరేషన్ లో పనిముట్ల మాయంపై విజిలెన్స్ ద్వారా దర్యాప్తు జరపండి
-ట్రాక్టరు ట్రాలీ మాయంపై ప్రస్తుత పాలక వర్గానికి ఏలాంటి సంబంధం లేదు
-పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి (ప్రజాజ్యోతి) :

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగంలో ట్రాక్టరు ట్రాలీ పోయిందనే అంశంలో ప్రస్తుత పాలక వర్గానికి కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కానీ ఏలాంటి సంబంధం లేదని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ అన్నారు.గురువారం నాడు కార్పొరేషన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో ఉన్న ట్రాక్టరు ట్రాలీ మాయం అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో పాటు నూతనంగా ఏర్పాటైన పాలక వర్గంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరైనది కాదాని గతేడాది జూన్ లోనే పాత పాలక వర్గం ఉన్న సమయంలోనే ట్రాక్టరు ట్రాలీ మరమ్మత్తుల కోసం సర్వీసు సెంటర్ కు తీసుకువెళ్లారనే విషయాన్ని మరిచి దొంగే దొంగ దొంగ అన్న చందంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు.ట్రాలీ మాయమైన అంశం తమ దృష్టి రాగానే కమీషనర్ ను దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని దానికి బాధ్యులైన ఎ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఇతరుల మీద విమర్శలు చేసే ముందు తామేంటో తెలుసుకుంటే బాగుంటుందని తప్పు చేసిన వారే ఇతరులపై నిరాధరమైన ఆరోపణలు చేసి నవ్వుల పాలు కావొద్దని హితవు పలికారు.విజిలెన్స్ తో దర్యాప్తు చేయిస్తాం...గత పాలక వర్గం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు జరిగిన అన్ని అంశాలపై విజిలెన్స్ కమీషన్ తో విచారణ జరిపిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయని అందుకే విజిలెన్స్ కమీషన్ కు త్వరలోనే లేఖ రాస్తామన్నారు.గతంలో



వచ్చిన అవినీతి ఆరోపణలు,కార్పొరేషన్ లావాదేవీలు లాంటి ప్రతి అంశంపై దర్యాప్తు జరిపించేలా అధికారులను కోరుతామన్నారు.శానిటేషన్ విభాగంలో గత ఏడాదిన్నార నుండి స్థిరమైన ఇన్స్పెక్టర్ లేకపోవడం మూలానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తు జరపాలని కార్పొరేషన్ కమీషనర్ ను కోరినట్లు తెలిపారు.మరమ్మత్తుల కోసం ఇచ్చిన మాట వాస్తవం... త్రిలేశ్వర్ రావు, కమీషనర్. శానిటేషన్ విభాగంలో ఉన్న ట్రాక్టరు ట్రాలీని గత ఏడాది జూన్ మాసంలో మరమ్మత్తుల కోసం ఇచ్చారని దర్యాప్తులో తేలిందని కమీషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ట్రాక్టరు ట్రాలీ మాయంపై వివరణ అడగ్గా ట్రాలీ ఎక్కడికి పోలేదని శానిటేషన్ విభాగంలో స్థిరమైన అధికారులు లేక పర్యవేక్షణ లోపం ఏర్పడిందని అన్నారు. అన్ని రిజిస్టర్ లో ఉన్నాయని తెలిపారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము







-పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి
-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లాలో జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమము(NADCP) 5వ విడత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి. వల్లూరు క్రాంతి గారు మరియు జిల్లా స్పెషల్ జడ్జి (SC/ST-POA) శ్రీమతి. సునీత రవీందర్ రెడ్డి గారు సంగారెడ్డి లోని వైకుంటపురం గోశాలలో ప్రారంబించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారు, రైతులు ఈ వ్యాధి సోకకుండా తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది అన్ని గ్రామాలలో ముందస్తు సమాచారంతో వెళ్లి టీకాలు వేసి భారత్ పశుదాన్ యాప్ లో వివరాలు పొందుపరచాలని కోరారు. జిల్లాలో తెల్లజాతి పశువులు 99188 నల్లజాతి పశువులు 113828 మొత్తం 213016 ఉన్నాయని, ఇట్టి పశువులకు ప్రతి సంవత్సరం రెండుసార్లు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి టీకాల కార్యక్రమము, పశువులు కలిగిన ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని చెప్పడం జరిగింది. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించకపోతే పశువులలో పాలోత్పత్తి తగ్గుతుంది మరియు సంతానోత్పత్తి కుడా తగ్గిపోతుంది. ఈ టీకాలు 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు ఇప్పించుకోవాలలని కోరారు. ఈ కార్యక్రమము నవంబర్ 14%ష్ట% వరకు జరగనుందని , కావున ప్రతి రైతు వారి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. వైకుంటపురం గోశాలలో మొత్తం 145 ఆవులకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డా. వసంత కుమారి, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి, వైకుంటపురం గోశాల నిర్వాహకులు, వరదాచార్యులు, జిల్లా సహాయ సంచాలకులు డా. సి.హెచ్. రవీంద్ర ప్రసాద్ మరియు జిల్లా సహాయ సంచాలకులు డా. రాజేశ్వర్ గార్లు, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. యామిని, డా. అజిత్ చంద్ర మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి మహర్షి వాల్మీకి చరిత్ర

-నేటి తరం వారికి స్ఫూర్తి
-మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకి
-జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు



సంగారెడ్డి, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఆది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు . జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి )



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 61 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు సుందరీకరణ, ఓపెన్ జిమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, 14వ వార్డులో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన గావించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, తెల్ల కృష్ణవేణి వినోద్ కుమార్, డప్పు కిరణ్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మధు సూధన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, కో-ఆప్షన్ సభ్యులు జంగాల వెంకటేష్, సీనియర్ నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, భూ లక్ష్మణ్, మధు యాదవ్, గిరి, రఘునాథ్, సుదర్శన్, రమేష్, చింత యాదవ్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాచితక ఇండ్లు కట్టుకునే నాపై కక్ష్య సాదింపా

- పేదల జీవితాలతో చెలగాటం తగదు
- గౌతమ్ నగర్ కాలనీవాసి శశి కుమార్



మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ ప్రజలను రాపోలు రాములు అనే పెద్దమనిషి అయోమయానికి గురిచేసి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని స్థానిక నివాసి శశి కుమార్ అన్నారు.గురువారం నాడు గౌతమ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శశి మాట్లాడుతూ రాపోలు రాములు మంగళవారం రోజున ఆయనతో పాటు మరికొందరిని వెంటపెట్టుకొని గౌతమ్ నగర్,అంబేద్కర్ నగర్ కాలనీలకు వచ్చి స్థానికంగా ఉంటున్న మాపై లేనిపోని ఆరోపణలు చేస్తు నయిం ముఠాతో మమ్ముల్ని పోల్చడం చాల భాద కలిగించిందని అసలు భూ కబ్జాదారుడు ఆయనేనని ఆరోపించాడు.1993 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగిన 65 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటే అదే పెద్దమనిషి నా ఇంటిపైకి వందమందిని పంపి గొడవచేసిన విషయం మరువక ముందే చిన్నచితక ఇండ్లు కట్టుకునే నాపై లేనిపోని ఆరోపణలు చేస్తు నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు.కొంతమంది ఇంటి నిర్మాణం చేపట్టే సమయం లేకపోవడంతో వాటిని నిర్మించి ఇస్తున్నందుకు ప్లాట్లు కబ్జా చేస్తున్నాడని అనడం సబేబానా ఇది వయస్సుకు పెద్దరికానికి తగునా అని ప్రశ్నించారు.గతంలో అయిదు ప్లాట్లు అమ్మి కొన్న వ్యక్తులు చనిపోవడం,వికలాంగులు ఉండడంతో వాటిపైకి కళాకారులను,గుండాలను పంపి కబ్జా చేసుకోవడానికి ప్రయత్నంలో భాగంగా ఆరోపణలు చేయడం ప్రారంభించాడని అన్నారు.ఇలాంటి లేనిపోని ఆరోపణలు మరోమారు చేస్తే ఊరుకునేది లేదని చట్టపరమైన చర్యలకు కూడ వెనకాడపోనని తెలిపారు.భాదితులు పి.రాహుల్,పి.రాణి,యాకుబ్,గౌసియా,సహీద బేగం,రఫీనా,రేష్మ,లలిత,మాదవి,రంజనలు పాల్గొన్నారు.

అమ్మిన వ్యక్తే మరలా నాది అంటున్నాడు – గౌసియా:
పది సంవత్సరాల క్రితం రాపోలు రాములు అనే వ్యక్తి వద్ద పదమూడు లక్షలు పెట్టి ప్లాటు కొన్నాం.కొంతంది వ్యక్తులు ఇంటి నిర్మాణం చేపట్టనీయకపోవడంతో ఇంటి నిర్మాణం చేయలేదు..అదే ప్లాట్ ను రాపోలు రాములు వద్ద కళాకారులమైన మేము కొన్నామని వచ్చి మమ్ముల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయారు.ఇది ఆయనకు తగునా మా డబ్బులు తీసుకొని వేరే వారిని మాపైకి పంపి ఇక్కడ ఉన్నవారు కబ్జాలకు పాల్పడుతున్నారని లేనిపోని అబద్దాలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నాడని తెలిపారు.సమయం లేక ఇంటి నిర్మాణం శశికి ఇవ్వడం జరిగింది – దయ్యాల నవీన్ : ఉద్యోగ రీత్యా ఇల్లుకట్టు కోలేని పరిస్థితిలో ఇల్లు కట్టీయమని శశిని కలిసి నిర్మాణం చేపించుకున్నామన్నారు.అలాంటిది ఆయన మా ప్లాట్లు కబ్జ చేశాడనడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు.మేము నిర్మాణం చేపించుకుంటున్నాం ఆయన చేస్తున్నాడు దీనిలో కబ్జా ఎక్కడుందని ప్రశ్నించారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి

-కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విజయవాడ జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి జాతీయ రహదారి ఎం.వి.ఆర్ కాంట్రాక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రోడ్లు భవనాలు శాఖ,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల సమన్వయంతో విజయవాడ జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ఈనెల 16న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రోడ్డు రవాణా రహదారుల కేంద్రమంత్రి నితిన్ గట్కరి ని స్వయంగా కలుసుకొని 40.00 కోట్ల నిధులతో నిర్మించే అండర్ పాస్ లను ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పిల్లర్స్ తో ఫ్లైఓవర్లు నిర్మించాలని, 350 కోట్లు మంజూరు చేయాలని, దీంతోపాటు మనసురాబాద్, హయత్ నగర్, వనస్థలిపురం, భాగ్యలత ప్రధాన ప్రాంతాలు కనుక విజయవాడ జాతీయ రహదారి రోడ్డు దాటేందుకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఎం వి ఆర్ కాంట్రాక్టర్లు సంబంధించిన అధికారులు స్వయంగా వచ్చి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. లిఫ్ట్ తో కూడిన నిర్మాణం కొరకు భాగ్యలత క్రీడా ముందు, లెక్చరర్స్ కాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. అండర్ పాస్ పై ఓవర్లు తక్కువ బడ్జెట్ తో నిర్మించడం వలన స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ విషయంపై కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గత జూన్ నెల బిజెపి నాయకులతో కలిసి పిల్లర్లు నిర్మించొద్దని అడ్డుకొని పార్లమెంట్ సభ్యులు ఈటల దృష్టికి తీసుకురావడంతో 40 కోట్లతో ఉన్న నిధులను 300 కోట్లు మంజూరు చేయించి మల్కాజ్గిరి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాతీయ రహదారిపై పిల్లర్లతో కూడిన ఫ్లైవోవర్లను నిర్మించాలని ప్రత్యేకంగా కోరినందుకు విజ్ఞప్తిని మన్నించి సానుకూలంగా స్పందించినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, ఏసిపి నవీన్ రెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గట్టుమల్లు, శ్రీనివాస్, రోడ్డు భవనాల శాఖ అధికారులు డి ఈ వెంకటేశ్వర రెడ్డి, ఏయి శరత్, ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా నాయకులు పోరంద మహేష్, అధికారులు పాల్గొన్నారు.

# హమాలి సంఘం కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి




చేవెళ్ల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):
హమాలి సంఘం కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో హమాలీలతో సమావేశము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై హమాలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్లో రంగారెడ్డి జిల్లా హమాలీ సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశము నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి రాష్ట్ర ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బాలరాజు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యులు బి చంద్రయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి హమాలి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా చేవెళ్ల మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు మంచినీటి సౌకర్యము, మరుగుదొడ్లు కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని హమాలీ కార్మికులకు తక్షణమే మౌలిక సదుపాయాలు ఈఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు డప్పు శివయ్య, మండల అధ్యక్షుడు శివ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, హమాలీ కార్మికులు మహేందర్, శివకుమార్, లక్ష్మయ్య, నరసింహ, రామచంద్రయ్య శ్రీనివాస్, శ్రీను, అనిల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఇండ్ల వద్ద స్మశాన వాటిక నిర్మాణ యత్నం

-పోలీసులకు ఫిర్యాదు చేసిన హరిజనులు
-పోలీసుల రంగప్రవేశంతో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితి
న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్న హరిజనులు
-హరిజనుల ఇండ్ల వద్దకు వెళ్ళవద్దని పోలీసుల ఆదేశం



యాచారం, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
దళితుల ఇండ్ల వద్ద తమ కులానికి చెందిన స్మశాన వాటికను నిర్మించ తలపెట్టడంతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్లో నక్కర్త దళిత కుటుంబాలు సీఐకి ఫిర్యాదు చేశారు. గురువారం నక్కర్తలోని బాధిత హరిజన కుటుంబాలు తెలిపిన వివరాల మేరకు కొందరు కురుమ కులస్తులు తమ మనుషులతో దళితుల ఇళ్ల వద్దకు వచ్చి స్మశాన వాటికను నిర్మాణం చేయాలన్న దురుద్దేశంతో ఎలాంటి అనుమతులు లేకుండానే జెసిబితో స్మశాన వాటిక కోసం నేలను చదును చేయించారని ఆరోపించారు. తమను మీకు ఏముందని మా ముందు నిలబడి మాట్లాడుతున్నారని అహంకారపూరితంగా హరిజనులను అవమానపరిచే విధంగా కులం పేరుతో దూషించారని తెలిపారు. కలకొండ బీరప్ప, అదే కులానికి చెందిన జాల నాగరాజు తమకు ఇష్టం వచ్చిన రీతిలో కులం పేరుతో దూషించారని తెలిపారు. గతంలో తాము నివాసం ఉంటున్న ఇండ్ల వద్ద కొంతమంది కురుమ కులస్తులు వ్యవహరించిన తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదు మేరకు పోలీసులు రంగప్రవేశం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొందని హరిజనులు స్థలం వద్దకి ఎవరు వెళ్ళవద్దని పోలీసులు ఆదేశించారని పేర్కొన్నారు. కురుమ కులస్తులు స్మశాన వాటికను నిర్మించడం ఎంతవరకు సమంజసమని హరిజనులు ప్రశ్నించారు. ఇప్పటికైనా దళితులను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారంతా కోరారు.

# అక్రమ గంజాయి రవాణా పై సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉక్కు పాదం





-టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆపరేషన్ లో నిషేదిత 40 కిలోల ఎండు గంజాయి, 50 గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం
-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్





సంగారెడ్డి , అక్టోబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 17-10-2024 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో మనూర్ ఎస్ఐ మరియు S-Nab సిబ్బందితో కలిసి మనూర్ మండలం, డవూర్ X రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నాగలగిద్ద వైపు నుండి నారాయణఖేడ్ వైపు వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు నెంబర్ KA29N1640 గల దానిని ఆపి తనిఖీ చేయగా కారు డిక్కీలో ప్లాస్టిక్ కవర్ కనిపించగా ప్లాస్టిక్ కవర్ లో ఘాటైన వాసనతో ఆకు పచ్చ రంగులో ఉండి, ఆకు ముద్దలుగా కలదు. అట్టి దానిని ఎండు గంజాయిగా గుర్తించి, తుకము వెయ్యగా 40 ఉన్నది. కారు డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా మల్లగొండ తండ్రి శ్రీపతి, వయసు: 31 సం.లు, వృత్తి. కార్ డ్రైవింగ్, నివాసం. బసవేశ్వర్ చౌక్, బిరదేవ్ కాలనీ, భాల్కి టౌన్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం. గా చెప్పినాడు.ప్రవృత్తి: నిందితుడు మల్లగొండ దొంగతనం కేసులో బీదర్ జైలులో ఉండగా, అక్కడ మల్కాన్గిరి, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాహుల్ చక్రవర్తి అనునతడు పరిచయమై.., అతను గంజా కేసులో బీదర్ జైలులో ఉన్నానని, నువ్వు కూడా గంజా సరఫరా చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని చెప్పి, భాల్కికి చెందిన మల్లేష్ గతంలో కూడ గంజా సరఫరా చేసి జైలుకు వెళ్లాడని, అతను కూడా ఇదే జైలులో ఉండేవాడు కొన్ని రోజుల క్రితమే జైలు నుండి విడుదలైనాడని, నువ్వు అతనిని కలువు అని చెప్పిగా అత్యాశతో జైలు నుండి విడుదలైన వెంటనే మల్లేష్ ను కలిసి ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్ లనుండి గంజాయి తీసుకువచ్చి, అమ్మి అధిక డబ్బులు సంపాదింస్తున్నాం అని, గత సెప్టెంబర్ నెలలో చిరాగ్ పల్లి పోలీసులు స్వాదీన పరుచుకున్న 140 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ తమవే నని, అప్పుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని వెళ్ళిన డిజైర్ కారు నాదే అని తన కారులో ఉన్న 40 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా ఈ రోజు తేది: 17-10-2024 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో పట్టుకోవడం క్రైమ్ నెంబర్: 50/2024, మానూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న నిందితులు: మల్లేష్ జాదవ్, దాదా పాటిల్, రాహుల్ చక్రవర్తి లు పరారీలో ఉన్నారు. అమీన్ పూర్ హష్ ఆయిల్: భీరంగూడ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు నిషేదిత హష్ ఆయిల్ (గంజాయి సంభందిత) వినియోగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అమీనపూర్ ఎస్ఐ విజయ్ రావ్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళి అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అఖిలేష్, ప్రేమ్ మరియు సాయి శివ ముగ్గురు నిందితులు చదువుకునే రోజుల నుండి కళాశాలలో హష్ ఆయిల్ తాగుటకు అలవాటుపడి బిలాల్, నివాసం సంగారెడ్డి మరియు శంకర్, లింగంపల్లి ల వద్ద కొనుగోలు చేసి తాగే వారు అని, అరకులో సుబ్బారావు అనే వ్యక్తి వద్ద హష్ ఆయిల్ లభిస్తుందని తెలుసుకొని, వీళు ళ వినియోగించుకోగా మిగిలిన హష్ ఆయిల్ అమ్మి డబ్బులు సంపాదించుకోవాలని దురుద్దేశంతో.., నిందితుడు సాయి అరకు వెళ్లి 50 గ్రాముల హష్ ఆయిల్ ను తీసుకొని వచ్చి బీరంగూడ వెంకటేశ్వర టెంపుల్ వద్ద 11 చిన్న, చిన్న డబ్బాలలో నింపి గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించడానికి వేచి చూస్తూ ఉండగా, అమీన్పూర్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని హష్ ఆయిల్ స్వాధీనపర్చుకొని, క్రైమ్ నెంబర్ 648/2024 నందు అమీన్ పూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల వివరాలు: 1) దాసు సాయి శివ తండ్రి కృష్ణారావు, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం. కిర్బీ కాలనీ, ముత్తంగి గ్రామం, పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా N/o భట్లూరు గ్రామం, సత్తెనపల్లి. మండలం, గుంటూరు జిల్లా. 2). కోయిలకండ్ల అఖిలేష్ తండ్రి చంద్ర శేఖర్, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం: లక్ష్మీ సాయి మేడోస్, అమీన్పూర్ టౌన్, సంగారెడ్డి జిల్లా N/o శంకరంపేట (A) గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా 3). మంద్రగుట్టి ప్రేమ్ తండ్రి యేసోబు, వయస్సు: 27 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం: దుర్గా ప్రావిన్స్ కాలనీ, అమీన్పూర్ పట్టణం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా N/o సైదాపురం గ్రామం, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, APపరారీలో ఉన్న నిందితులు: 4) సుబ్బారావ్, నివాసం అరకు వ్యాలీ, 5)శంకర్, నివాసం లింగం పల్లి, 6)జాయ్ మరియు 7) బిలాల్. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా s-Nab నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. ఈ ప్రెస్ మీట్ లో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, S-Nab ఇన్స్పెక్టర్ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, నారాయణ్ ఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్, మనూర్ ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా భారత్ ఫిట్ నెస్ జిమ్ ప్రారంభోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని,అందుకు ఫిట్ నెస్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని,ప్రతి మనిషి నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ అన్నారు. గురువారం హయత్ నగర్ బొమ్మల గుడి రోడ్డు లోని ప్రగతి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఫిట్ జిమ్ ను వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి నిర్వాహకులు భవర్లాల్ సిర్వి,చంపలాల్ సిర్వి,ముఖేష్ సిర్వి లతో కలిసి ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిమ్ నిర్వాహకులు హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శిర్వి సమాజ్ ఎల్బీనగర్ ప్రెసిడెంట్ వెనెరంజీ చోయల్, సెక్రటరీ ప్రకాష్ జి సెప్త, ప్రగతి నగర్ కాలనీ కార్యదర్శులు నరసింహారెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాదంలో యువకుడు మృతి

చేవెళ్ల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):



బీజాపూర్ రహదారిపై ఆటోలో నుంచి ఎగిరిపడి యువకుడు మృతి చెందిన సంఘటన చెవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం మరకలు గ్రామానికి చెందిన పుట్ట శంకర్ వయసు 21 నగరంలోని చేపల వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడు. నగరం చుట్టూ జరిగే సంతలలో చేపలు అమ్మేందుకు నిత్యం ఆటోలో వెళ్లేవారు. గురువారం చేవెళ్ల సంతలో చేపలు అమ్మేందుకు నగరం నుంచి ఆటోలో బయలుదేరగా ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో కేసారం గేటు సమీపంలోకి రాగానే ఆటో అదుపుతప్పి ఒకవైపు ఒరగడంతో అందులో ఉన్న శంకర్ రాములు ఎగిరి రోడ్డుపై పడ్డారు. శంకర్ తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# నేడు ప్రో కబడ్డీ హైదరాబాద్ లీగ్ సీజన్-11 ప్రారంభం



**ముషీరాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
ప్రో కబడ్డీ లీగ్(కేపీఎల్) శుక్రవారం(నేడు) గచ్చిబౌలి జీఎంసిబి ఇండోర్ స్టేడియంలో తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్ జట్ల మధ్య జరిగే ఉత్కంఠభరితమైన ఓపెనర్‌తో లీగ్ ప్రారంభం కానుందని పీకేఎల్ లీగ్ కమీషనర్, హెడ్ ఆఫ్ స్పోర్ట్స్ లీగ్ అనుపమ్ గోస్వామి పేర్కొన్నారు. కొత్త సీజన్‌ను పురస్కరించుకుని నగరంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. వారు మాట్లాడుతూ మెటాతో మా భాగస్వామ్యం ఫలితంగా పీకేఎల్ కెప్టెన్‌లు, ప్రముఖ సృష్టికర్తల బృందంతో ప్రదర్శన మ్యాచ్ నిర్వహించడం అత్యంత ఉత్తేజకరమైన క్షణాలలో ఒకటి అన్నారు. ఈ మ్యాచ్‌కు హాజరైన ప్రముఖ సృష్టికర్తల్లో బిగ్ నెర్డ్స్, హార్దిక్ బంగా, సిధాంత్ సర్ఫేర్, ఆశిష్ సింగ్, ఇతరులతో సహా, క్రీడకు సరికొత్త మరియు ఆకర్షణీయమైన చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మషాల్ స్పోర్ట్స్‌లో టీమ్ కెప్టెన్‌లు పవన్ సెహ్రావత్(తెలుగు టైటాన్స్), పర్దీప్ నర్వాల్(బెంగళూరు బుల్స్)తో కలిసి మిగిలిన 10 జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

# ఎన్ స్యూర్ హెల్తీ స్పైన్, హెల్తీ ఇండియా క్యాంపెయిన్

**-ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా ప్రారంభం**

**ముషీరాబాద్, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :**
ఎన్ స్యూర్ హెల్తీ స్పైన్, ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్ ప్లాట్‌ఫారమ్, ప్రపంచ వెన్నెముక దినోత్సవం-24ని పాటించడంలో గ్లోబల్ కమ్యూనిటీలో చేరిందని ఎన్ స్యూర్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగానే ఎన్ స్యూర్ 'హెల్తీ స్పైన్, హెల్తీ ఇండియా' అనే క్యాంపెయిన్ న్ని ప్రారంభించిందన్నారు. ఈ 100-రోజుల క్యాంపెయిన్ వెన్నెముక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. వెన్నెముక గాయాల గురించి అవగాహన, స్క్రీనింగ్, అంచనా, నివారణను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ వెన్నెముక దినోత్సవం, అక్టోబర్ 16 నుండి, ఎన్ స్యూర్ హెల్తీ స్పైన్ దేశంలో మొదటిసారిగా 'హెల్తీ స్పైన్, హెల్తీ ఇండియా'ను పరిచయం చేస్తోందన్నారు. ఇది ప్రతి ఒక్కరినీ వారి వెన్నెముక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రోత్సహిస్తుందన్నారు. నివారణ చర్యల గురించి అవగాహన పెంచుతుందన్నారు. సమగ్ర స్క్రీనింగ్, అసెస్‌మెంట్‌లు, స్పోర్ట్స్ మెడిసిన్ ఫిజిషియన్‌లతో స్పెషలిస్ట్ సంప్రదింపుల ద్వారా ప్రోయాక్టివ్, ప్రైమరీ, ప్రివెంటివ్ స్పైన్ కేర్ వైపు ఒక నమూనా మార్పు తీసుకురావడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం అన్నారు. 100 రోజుల క్యాంపెయిన్ అక్టోబర్ 16 నుండి జనవరి 26 వరకు ఉంటుందన్నారు.




# ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో జమ



**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు రుణమాఫీ పై జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష**
**-వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.**
**-ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి లో సమస్యల తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**
**-కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద అవసరం అయిన హమాలీలను ఏర్పాటు చేయాలి**
**-కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పలిన్ లు అందుబాటులో ఉంచాలి**
**-రైతు రుణమాఫీ వేగవంతంగా అమలు చేయాలి**

**సంగారెడ్డి , అక్టోబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98 245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో రుణమాఫీ కింద జమ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రుణమాఫీ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకారులతో రుణమాఫీ పై తరచూ సమీక్షలు జరిపి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వరి పంటను రెండు పంటలుగా సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతింటున్నదని యాసంగిలో పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించి భూసారం పెంపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెండు పంటలు వరి పండించడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఈ విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రుణ మాఫీ ఇంకా మిగిలిన రైతులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకొని ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు కొందరు రైతులకు ఆధార్ ధరణి పుస్తకాలలో పేర్ల ల్లో తేడా కారణంగా రుణమాఫీ అందడంలో జాప్యం జరుగుతుందని అధికారులు ఒక మంత్రికి సూచించారు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు . వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే రైతు కుటుంబ సభ్యుల సర్వే చేశారని సర్వే ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల ఋణ మాఫీ ప్రభుత్వ నిభందనల ప్రకారం అందించాలని పేర్కొన్నారు జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ప్రభుత్వం సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలు రూ. 2320 రూపాయలు, కామన్ వెరైటీ రకానికి రూ. 2300 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు . సన్న రకంధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు కోసం తెలంగాణా ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం గ్రహించుకొని తూకంలో ధరలు మోసం లేకుండా మోసం లేకుండా లబ్ధి పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించడంతోపాటు మిల్లులలో ధాన్యం దిగుమతి వేగవంతంగా పూర్తి అయ్యేలా అవసరమైన అవసరమైన హమాలీలను కోనుగోలు కేంద్రాలు, మిల్లులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన టార్పాలి ఇల్లు తుర్పారబట్టి యంత్రాలు తేమ చూసే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తూకంలో మోస పోకుండా ఉండేందుకు కోసం తూనికల కొలతల శాఖల అధికారులు జిల్లాలోని అన్ని ధర్మ కాంట లలో తనిఖీలు చేపట్టాలన్నారు తూకంలో ఎక్కడైనా. మోసం జరుగుతున్నట్లు అధికారులు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణా లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన వాహనాలను సమకూర్చుకోవాలని ప్రమాణ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం తోకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు తహసిల్దార్లు డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు జిల్లా స్థాయిలో కలెక్టర్ అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాలలో సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఖాళీ సంచులు కొడత లేకుండా ముందు జాగ్రత్తగా జిల్లాకు అవసరమైన సంచులు అందుబాటులో ఉంచుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పౌరసరఫరా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కొండలరావు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి డిఆర్డిఏ పిడి జ్యోతి, సహకార శాఖ మార్కెటింగ్ శాఖ తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా పని చేస్తా



-మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణలో నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కండ్లకోయలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఉమ్మడి శామీర్ పేట్ మండలం కేశవరం గ్రామ సర్పంచిగా, ప్రస్తుతం మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో తనకు అప్పజెప్పిన బాధ్యతలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని తెలిపారు. రైతులకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువయ్యేలా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, వివిధ కార్పొరేషన్ మున్సిపాలిటీ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాలకు భూములు ఇచ్చిన రైతులకు భూములు ఇచ్చే బాధ్యత మాది: మంత్రి దామోదర రాజ నరసింహ





**కల్హే ర్. 17 అక్టోబర్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 25 ఎకరాల భూమిని పెద్ద మనసుతో ఇచ్చిన రైతులకు, అండగా నిలబడతామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సిర్గాపూర్ మండలం వాసర్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పాఠశాల కోసం భూమి ఇచ్చిన, 15 కుటుంబాలకు మరో చోట భూమి ఇస్తామని చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు ధైర్యం ఇచ్చారు. వెనుకబడిన ప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. మొన్న ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి అధిక మొత్తంలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు రావడం హర్షనీయమని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్. శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి ఆశ్రమ పాఠశాలకు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞత అభినందనలు తెలిపినారు మంత్రి ఇచ్చిన మాట ప్రకారం 15 మంది రైతులకు అనువైన పంటలకు భూమి త్వరలో ఇవ్వగలమని సభాముఖంగా హామీ ఇచ్చారు.

# సిపిఎం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా బర్ల మల్లేష్

**యాచారం, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని నానక్ నగర్ లో గురువారం సిపిఎం గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. సభల్లో ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ పాల్గొన్నారు. సభ అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా బర్ల మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన మల్లేష్ మాట్లాడుతూ పార్టీ మరింత బలోపేతమయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కాలుష్య కారకాలను వెదజల్లే ఫార్మాసిటీ ఏర్పాటుకు వ్యతిరేకంగా పనిచేస్తానని అన్నారు. అర్హులైన రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేంతవరకు రైతుల పక్షాన నిలబడి పార్టీ శ్రేణులతో కలసి పనిచేస్తానని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని నెరవేరుస్తానని అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**శామీర్ పేట్, అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి)**

ఉద్దెమర్రి లో ప్రసిద్ధి చెందిన అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణ శ్రీ శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విష్ణు శివాలయం కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో అతిపురాతనమైన శ్రీ విష్ణు శివాలయం అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈసందర్భంగా పలువురు మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ ఇటీవల దాతల సహకారంతో దేవాలయాన్ని అభవృద్ధి చేస్తున్నామని తెలిపారు. మరిన్ని సౌకర్యాల కల్పన కోసం రూ.50 లక్షల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులతో ఆలయ ముఖద్వారముపైన రెండు గాలిగోపురాలు, కళ్యాణమండపం, నిర్మించుటకు సి.జి.ఎఫ్. (కామన్ గుడ్ ఫండ్) ద్వారా నిర్మించగలరని తెలిపారు. అలాగే దేవాలయమునందు భక్తుల కొరకు వాగు ఒడ్డున పుష్కర ఘాట్ నిర్మించగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకటగిరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# గున్గల్ క్రీడా వద్ద రోడ్డు ప్రమాదం పలువురికి గాయాలు

-ఆటోను వెనక నుండి ఢీ కొట్టిన కారు

**యాచారం, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**

సాగర్ రహదారిలో ఈనెల 16న రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం బాధిత బంధువు ఫిర్యాదు మేరకు సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా, చందంపేట మండలం, మురుపునూతల గ్రామానికి చెందిన గొడుగు తిరుపతయ్య (40) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆటో గున్గల్ క్రీడా సమీపంలోకి చేరుకోగానే వెనక నుండి వచ్చిన కారు డ్రైవర్ (టీఎస్ 07 జిఎఫ్ 8300) అజాగ్రత్తతో అతివేగంగా కారు నడుపుతూ ఆటోను ఢీకొట్టగా ఆటో పల్టీ కొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ తిరుపతయ్యకు ఆటోలో ఉన్న వెంకటమ్మ, బర్రి విష్ణు, మొండే చంద్రకళ, గెనబోయిన సరితకు రక్త గాయాలయ్యాయని వారందరిని చికిత్స నిమిత్తమై ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహను శాలువతో సన్మానం. దేవదాస్.



**కల్హే ర్ 17 అక్టోబర్ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ప్రముఖ వార్త విలేఖరి గైని దేవదాస్. కల్హే ర్. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు డాక్టర్. దామోదర రాజసింహ ని వాసరలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా. మర్యాదపూర్వకంగా కలసి మంత్రివర్యులను దేవదాస్ .శాలువాతో సన్మానించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి పాల్గొన్నారు